


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 181 | మంగళవారం 07- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

**పబ్లిక్ గ్రీవెన్స్ సమస్యలు తక్షణం పరిష్కరించాలి**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

గిరిజన ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజనులకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే లక్ష్యమని అన్నారు. పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు.



## దక్షిణ కొరియా పర్యటలనో లోకేశ్



**పెట్టుబడుల కోసం పలువురితో వరుస భేటీలు**

దక్షిణ కొరియా పర్యటనలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా ఉన్నారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అయి చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా షూఆల్స్ ఛైర్మన్ లీ చియాంగ్-గెన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో షూఆల్స్ పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి అడ్డుపడితే గుణపాఠం తప్పదు

**వైసిపికి మంత్రి నారాయణ హెచ్చరిక**

ఏపీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడితే ప్రజలు సహించరని.. మంచిని చెడుగా చూపిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పురపాలక శృాఖ మంత్రి నారాయణ హెచ్చరించారు. సోమవారం నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మల్లెల సంజీవయ్య హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.



## పేర్ని నానిలా పార్టీలు మారలేదు

**మంత్రి సత్యకుమార్ కౌంటర్**

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటారంటూ వ్యాఖ్యానించారు. 'నేను పార్టీలు మారే అవకాశవాదిని కాదు.. నాని అవకాశం కోసం



## ఏపీలో ఆరుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

**ఆరుగురు యువ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం**

**అడ్మిన్ ఓఎస్డీగా నవజ్యోతి మిశ్రా బదిలీ**

**నంద్యాల జిల్లా ఏఎస్పీగా సుస్మిత బదిలీ**



## బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు.



# ముఖర్జీ సేవలు నిరుపమానం

**దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి**

**హైడ్రా తీరుపై మరోమారు ఆగ్రహం**

**శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా**



# రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

**అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాల ఏర్పాటు**

**బిసి సంక్షేమశృాఖ మంత్రి సవిత వెల్లడి**

రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి సవిత చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 109 గురుకులాలకు అదనంగా మరో 10 కొత్త బీసీ గురుకులాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ ప్రవేశాల కోసం టేకులోడు, సింహాచలంలో రెండు ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు.బీసీ సంక్షేమానికి తొలి మూడు బడ్జెట్లలో వరుసగా రూ.39 వేల కోట్లు, రూ.47 వేల కోట్లు, రూ.51 వేల కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి సవిత తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ..



## ఎపిలో విలేజ్ మార్ట్‌ల ఏర్పాటు

**మార్కెట్ ధరలకన్నా తక్కువగా సరుకుల విక్రయం**

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**



గ్రామాల్లో విలేజ్ మార్ట్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకే నిత్యావసరాల అమ్మకాలు జరగనున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం లాల్‌పురంలో పైలట్ ప్రాజెక్ట్‌ను ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై పాపాం కడుక్కోండి

**అసెంబ్లీకి వచ్చి నిజాలు చెప్పండి**

**లక్ష కోట్లు ఎలా,ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పాలి**

**పేదలకు ఎందుకు ఇళ్లు నిర్మించలేదో చెప్పండి**

**కెసిఆర్‌కు సవాల్ చేసిన మంత్రి పొంగులేటి**



## రేపు, ఎల్లుండి కడప జిల్లాలో పర్యటించనున్న జగన్



**రేపు ఉదయం 11.30 గంటలకు పులివెందుల చేరుకోనున్న జగన్**

**రేపు రాత్రికి పులివెందులలోనే బస**

**ఎల్లుండి ఇడుపులపాయలో వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్**

## వనరుల సద్వినియోగంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

**హార్టీకల్చర్ సిరులకు లింగాల మండలం కేస్ స్టడీ**

**51.88 చదరపు కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ'**

**ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 రీజియన్లలో స్పోర్ట్స్ సిటీలు**

**6 నెలల్లో ఏఈఆర్, టీఈఆర్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి**

**రెండు నెలల్లో ప్రతీ జిల్లాకు డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్ రూపకల్పన**

**ప్రజలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాల తర్వాతే తుది ప్రణాళిక**

**విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి బ్యూరో చీఫ్ జూలై 6: నంది పత్రిక** ఉద్యానవన పంటల సాగుతో తలసరి ఆదాయంలో సరికొత్త రికార్డ్ సృష్టించిన కడప జిల్లా లింగాలం మండలం స్ఫూర్తితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్



# ముఖర్జీ సేవలు నిరుపమానం

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఇళ్లు, నిర్మాణాల విషయంలో మాత్రం మెరుపు వేగంతో నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా బుల్డోజర్లతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. ఒవైసీ కుటుంబానికి చెందిన బారిష్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని దుయ్యబట్టారు. సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌ను ఆక్రమించి ఈ క్యాంపస్ నిర్మించారనే ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుని, ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా సర్కారు తీరు మారలేదన్నారు. హైడ్రా, విద్యాశాఖ సహా పలు శాఖల నుంచి కోర్టు వివరాలు కోరినా, సామాన్యులపై చూపించే తొందరపాటును ఫాతిమా కాలేజీ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌ను యావత్ ముస్లిం సమాజానికి ఏకైక ప్రతినిధిగా భావిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. హైడ్రా చర్యల వల్ల ఎంతోమంది పేద ముస్లింల ఇళ్లు కూలిపోయి, వారి జీవనోపాధి దెబ్బతిన్నప్పుడు మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు. ఒవైసీ సోదరుల సొంత ఆస్తుల విషయానికి వచ్చేసరికి మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే తాటిపైకి వస్తున్నాయన్నారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లతో విధ్వంసం సృష్టించి, కాంగ్రెస్-మజ్లిస్ రాజకీయ బంధం కోసం పెద్దల ఆస్తులకు నిరంతర రక్షణ కల్పించడమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యతగా మారిందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ 'ఒకే చట్టం, ఒకే న్యాయం' అనే సూత్రాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# రూ.500 కోట్ల సాస్కి నిధులతో గురుకుల భవనాలు

మూడో బ్జడెట్‌లో బీసీల సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో రూ.51 వేల కోట్లు కేటాయించామన్నారు. ఆరు బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రూ.26.71 కోట్లతో 62 ఎంజేపీ గురుకుల భవనాల మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడా సామగ్రి, ట్రాక్‌సూట్లను అందజేస్తున్నామన్నారు. చెస్‌లో ప్రతిభ పెంపొందించేందుకు ఏపీ చెస్ అకాడమీతో ఎంవోయూ కుదుర్చుకున్నామని తెలిపారు. 998 బీసీ హాస్టళ్లలో 85 వేల మంది విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లలో రూ.80 కోట్లతో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతులను అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. 772 హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు, 642 హాస్టళ్లలో ఇన్వర్టర్లను ఏర్పాటు చేశామన్నారు. సివిల్స్, డీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2 పోటీ పరీక్షలకు బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో మూడు ప్రత్యేక బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రూ.1000 కోట్లతో ఆదరణ-3.0 అమలు చేసి బీసీలకు ఆధునిక పరికరాలను పంపిణీ చేస్తామన్నారు. బీసీల ఆత్మగౌరవం కోసం దేశంలోనే తొలి బీసీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురానుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సవిత తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రెండేళ్లలో 117.68 లక్షల మంది లబ్దిదారులకు రూ.32,533.68 కోట్ల సహాయం అందించామన్నారు. గత ఐదేళ్ల కాలంలో గొడ్డలి పార్టీ అక్రమాలకు చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. రైజింగ్ రాయలసీమ.. సీఎం చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్ధాంతమన్నారు. అన్ని రంగాల్లోనూ రాయలసీమను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేలా రేయింబవళ్లు కృషి చేస్తున్నారని తెలిపారు. హార్టికల్చర్, ఐటీ, పారిశ్రామిక, డిఫెన్స్, పర్యాటక , డ్రోన్ హబ్‌లుగా రాయలసీమను ముందంజలో నిలబెడుతున్నారని అన్నారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో దాదాపు మూడో వంతు అంటే రూ.85 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయని మంత్రి సవిత పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై పాపాం కడుక్కోండి

గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చిందని కానీ, పేదవాడికి ఒక సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం వారికి మనసు రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్లే, దాన్ని ఓపెన్ చేసింది వాళ్లే, చివరకు అది కూలిపోయింది కూడా వాళ్ల హయాంలోనేనని మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు వాళ్లే కాళేశ్వరం దగ్గరకు పోయి తామేదో చేశామంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.సిద్దిపేట జిల్లా ములుగులో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లపట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే కింద ఉన్న ప్రాంతమంతా కొట్టుకుపోతుందని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించినా, బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టు కట్టినప్పుడు గత పాలకులకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. కేవలం అధికారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపడం ఆపాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి. కాళేశ్వరాన్ని ఎలా కట్టారో సమాధానం చెప్పి.. తాము చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని సవాల్ విసిరారు. వారు ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదికగా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కేసీఆర్ సభకు వచ్చి కాళేశ్వరంపై పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే కాళేశ్వరం కట్టారని.. ఆ ప్రాజెక్టు పేరుతో నిధులు మెక్కారని ఎద్దేవా చేశారు. కానీ నిందలేమో తమ ప్రభుత్వంపై వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. ప్రతిసారి కఱ్ఱు కాల్చి వాత పెడుతున్నారని హెచ్చరించారు. పేదోడి కష్టం తెలియని బీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రం కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. అధికారం కావాలనే దాహంతో తమ ప్రభుత్వంపై నిందలు మోపడం బీఆర్ఎస్ నేతలు ఆపాలని హితవు పలికారు. చిత్తశుద్ధితో సలహాలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీకి రావాలని కోరారు. ప్రపంచంలో ఉన్న ఏడు వింతలు కాదని.. ఎనిమిదో వింత కాళేశ్వరమని ఆనాడు చెప్పిన పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. కాళేశ్వరం ఎలా కట్టారో చెప్పాలని, కేసీఆర్ తెలంగాణకు చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అసంపూర్తిగా కట్టి మధ్యలోనే వదిలేశారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. గుడిసెలు లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వదిలేసిన ఆ అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అన్నింటినీ రిపేర్ చేసి త్వరలోనే పేదలకు అందిస్తామని భరోసా ఇచ్చారు. అవసరమైతే తల తాకట్టు పెట్టి అయినా సరే, అర్హులైన ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే తమ ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 32 వేల పూరి గుడిసెలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో ఇవ్వలేక పోయిన వాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో ఇస్తామని.. వారికే మొదటి ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించారు. ఏ పార్టీల్లోని లబ్దిదారులైనా.. పైరవీ లేకుండా చిత్తశుద్ధితో ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో సిద్దిపేట గజ్వేల్, సిరిసిల్ల, నియోజకవర్గాల్లో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అత్యధికంగా కట్టుకున్నారని చెప్పారు. వేరే నియోజకవర్గాల్లో అరకొరగా 50, 60 ఇళ్లు కట్టి అసంపూర్తిగానే వదిలేశారని తెలిపారు. రెండోవిడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని వ్యాఖ్యానించారు. గతంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు కూడా డబ్బులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించామని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 500 ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# రేపు, ఎల్లుండి కడప జిల్లాలో పర్యటించనున్న జగన్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రేపటి నుంచి రెండు రోజుల పాటు కడప జిల్లాలో పర్యటించనున్నారు. పార్టీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం... రేపు ఉదయం 11.30 గంటలకు జగన్ పులివెందుల చేరుకుంటారు. అనంతరం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ప్రజలు, నాయకులను కలుసుకుంటారు. అక్కడ 'ప్రజాదర్బార్' నిర్వహించి, ప్రజల నుంచి స్వయంగా వినతులు, సమస్యల అర్జీలను స్వీకరిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలోనే బస చేస్తారు. బుధవారం ఉదయం పులివెందుల నుంచి బయలుదేరి 7.30 గంటలకు ఆయన ఇడుపులపాయకు చేరుకుంటారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని.. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఈ సంస్మరణ కార్యక్రమం ముగిసిన అనంతరం జగన్ అక్కడి నుంచి తిరుగుప్రయాణం అవుతారు.

## వనరుల సద్వినియోగంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ పురోగతికి హార్టికల్చర్ గ్రోత్ ఇంజిన్ అవుతుందని...25కు పైగా ఉద్యాన ఉత్పత్తులు సాధించేలా చూడాలన్నారు. ఈ ప్రాంత స్థితిగతులు మార్చే శక్తి హార్టికల్చర్‌కు ఉందని...తిరుపతి ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్‌లో రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. పూర్వోదయ పథకం కింద రూ.40,000 కోట్లు, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో వచ్చే మరో రూ.60,000 కోట్లు ఉద్యానవన రంగానికి ఊతమిస్తాయని అధికారులకు సీఎం చెప్పారు. పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల కన్నా...సీమలోని ఓ మండలంలో ప్రజల తలసరి ఆదాయం అధికంగా ఉండటాన్ని అధ్యయనం చేయాలని సీఎం అన్నారు. కడప జిల్లా లింగాల మండలంలో ప్రజలు రూ. 7.30 లక్షలు తలసరి ఆదాయం కలిగి ఉండడం హార్టికల్చర్ పంటల సాగు వల్ల కలిగే లాభాలకు నిదర్శనమని సీఎం స్పష్టం చేశారు. హార్టికల్చర్ కు అత్యంత అనువైన రాయలసీమలో ఆ దిశగా ప్రజలను మరింత ప్రోత్సహించాలన్నారు. సీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను తీసుకువస్తే అక్కడ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా మారుతాయని సిఎం అన్నారు. ఆ దిశగా జిల్లా అధికారుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు ప్రణాళికతో పనిచేయాలన్నారు. సచివాలయంలో సోమవారం రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ రీజియన్లపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణపై పలు మార్గదర్శకాలను సూచించారు. ఇప్పటికే విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రణాళిక ఆవిష్కరించగా...6 నెలల్లో అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ల మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యాక ముసాయిదాను ప్రజలు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. రెండు నెలల్లో డిస్ట్రిక్ట్ ఎకనమిక్ ప్రొఫైల్ ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాల కలెక్టర్లు ఏ రంగాల్లో తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీలు** అమరావతి, తిరుపతి, విశాఖలో అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో మూడు ప్రాంతాల్లోనూ స్పోర్ట్స్ సిటీల అభివృద్ధి జరగాలన్నారు. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంలో సూర్య లంక సహా వివిధ ప్రాంతాల్లోని బీచ్ ఫ్రంట్ లను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సూర్య లంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం నిర్దేశించారు. తీరప్రాంత పర్యాటకం, గ్లోబల్ బిజినెస్-ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్, గ్లోబల్ టాలెంట్-ఎలైట్ లివింగ్ అనే 3 పిల్లర్లపై 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లోని 51.88 చదరపు కి.మీ. విస్తీర్ణంలో 'వైజాగ్ బే సిటీ' అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేలా ప్రముఖ సంస్థల్ని ఆహ్వానించాలన్నారు. బే సిటీలో 3,291 ఎకరాల ప్రభుత్వ భూమి లభ్యత ఉందని గుర్తించినట్టు ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్లో ఇప్పటికి మొత్తం 49 ప్రాజెక్టులు రాగా...వీటిలో 18 ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని, మరో 12 త్వరలో గ్రౌండ్ కానున్నాయని అధికారులు వివరించారు. మరో 19 ప్రాజెక్టులు ప్రణాళిక దశలో ఉన్నాయని చెప్పారు. అయితే వీటితో పాటు వచ్చే 3 నెలల్లో లక్ష చదరపు అడుగుల్లో ఇంటర్నేషనల్ కన్వెన్సన్ సెంటర్, హోటళ్లు, ఐటీ ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అరకు-పాడేరు-విశాఖను పర్యాటక సర్కిల్‌గా రూపొందించి ప్రత్యేక ఆకర్షణ తీసుకురావాలన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లతో విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ఎంతో ఆస్కారం ఉందన్నారు. వెల్నెస్ సెంటర్లకు ప్రత్యేకంగా భూ కేటాయింపులు జరపాలన్నారు.

**అమరావతి ఎకనామిక్ రీజియన్‌టీఈఆర** రాష్ట్ర జనాభాలో 32 శాతం అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో నివసిస్తున్నారని... భౌగోళికంగా 33 శాతం విస్తరించి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. భౌగోళికంగా రాష్ట్రానికి మధ్యలో ఉండటం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండటం ఏఈఆర్‌కు కలిసొచ్చే అంశమని అన్నారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం...మొత్తం 9 జిల్లాలు అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఉండగా... వీటిలో అన్నింటికన్నా కృష్ణా జిల్లా తలసరి ఆదాయంలో ముందుందని అధికారులు చెప్పారు. జిల్లాల వారీగా రీజియన్ అభివృద్ధి జరిగేలా వర్క్ షాపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆక్వా, పామాయిల్, కోకో ఉత్పత్తులతో పాటు...కొల్లేరు సరస్సును రీజియన్ అభివృద్ధి కోసం వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు.

**వీఈఆర్, ఏఈఆర్‌తో పోటీపడేలా టీఈఆర్** ఖనిజ సంపద నుంచి హార్టికల్చర్ వరకు...పుణ్యక్షేత్రాల నుంచి పర్యాటక ప్రాంతాల వరకు రాయలసీమకు ఉన్న అనుకూలతను మార్కెటింగ్ చేసుకోవాలని సీఎం అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే పెద్దఎత్తున పెట్టుబడులు... తద్వారా యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. విశాఖ, అమరావతి రీజియన్లతో పోటీ పడేలా తిరుపతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి జరగాలన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, ఐఐటీ వంటి విద్యా సంస్థలు, గోల్డ్, ఐరన్ ఓర్, లైమ్ స్టోన్ వంటి ఖనిజ వనరులు రాయలసీమ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గండికోట, హార్సిలీహిల్స్, తలకోన వంటి పర్యాటక ప్రాంతాలను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. శ్రీసిటీ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రియల్ పార్క్‌గా నిలుస్తోందని...అలాగే ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్స్, రెన్యువబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్... ఇలా అన్ని రంగాల్లోనూ పెట్టుబడులకు తిరుపతి రీజియన్ అనుకూలమన్నారు. ఇచ్ఛాపురం నుంచి చెన్నయ్ వరకు నాలుగు వరుసల రైల్వే లైన్ వస్తోందని... మౌలిక వసతులను వినియోగించుకుని టీఈఆర్‌ను మరింతగా ఎలా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయాలన్నారు.

**0.90 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా టీఈఆర్** స్వర్ణాంధ్ర 2047 విజన్ మేరకు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా ..తిరుపతి ఎకనమిక్ రీజియన్ వాటాగా 0.90 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. టీఈఆర్ ప్రణాళికల కోసం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, అన్నమయ్య...మొత్తం 9 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అధికారులు చెప్పారు. ప్రతీ 2 నెలలకు ఒకసారి 3 ఎకనామిక్ రీజియన్లపై సమీక్ష నిర్వహిస్తామని సీఎం అన్నారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈ మూడు రీజియన్ల ప్రత్యేక అధికారులు ముఖేష్ కుమార్ మీనా, సురేశ్ కుమార్, యువరాజ్ లు పాల్గొన్నారు.

# పాతబస్తీలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేత!

హైదరాబాద్ పాతబస్తీ వాసులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) కీలక ప్రకటన విడుదల చేసింది. గోషామహల్ పరిధిలోని అల్లాబండ రిజర్వాయర్ వద్ద చేపడుతున్న అత్యవసర మరమ్మతుల కారణంగా జూలై 6, సోమవారం ఉదయం 6 గంటల నుంచి 24 గంటల పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ పనులు మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయని జలమండలి అధికారులు వెల్లడించారు. 10 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల అల్లాబండ రిజర్వాయర్ ఇన్లెట్, అవుట్‌లెట్ పైప్‌లైన్ల వద్ద భారీ లీకేజీలు ఏర్పడటంతో, వాటిని అరికట్టేందుకు బటర్ ఫ్లై వాల్వులను మార్చాలని అధికారులు నిర్ణయించారు.

# గిరిజన ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు

పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో జీరో వేస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.పురపాలక, పంచాయతీరాజ్, హోం, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. విశాఖపట్నం సముద్రం తీరంలో బోటు మునిగి మత్స్యకారులు గల్లంతైన ఘటనలో తక్షణ స్పందనగా ఏయే విభాగాలు ఎలా స్పందించాయన్నదే కీలకమని అన్నారు. ఏపీ అభివృద్ధిలో ప్రజాపాలనలో పొలిటికల్ మేనేజ్‌మెంట్ - బ్యూరోక్రటిక్ యాక్షన్ సమపాళ్లలో ఉండాలని దిశానిర్దేశం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మూడు నెలల్లో యూఎల్‌బీల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న చర్యలపై సమాచారం ప్రజల్లోకి వెళ్లేలా చూడాలని నిర్దేశిరచారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, వ్యర్థాల సేకరణకు స్వచ్ఛ రథాలు, ఇంటింటికీ చెత్త సేకరణ లాంటి అంశాల్లో స్పష్టమైన ఎస్ఓపీ జారీ చేయాలని ఆదేశించారు. నెలరోజుల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలూ అవేర్ 2.0 ద్వారా ఏ మేరకు ఫలితాలు వచ్చాయో విశ్లేషించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం మారుమూల ప్రాంతాల్లోని టవర్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# దక్షిణ కొరియా పర్యటలనో లోకేశ

ఏపీలో ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని షూఆల్స్‌కు మంత్రి ఆహ్వానం పలికారు. ఏపీని రిటైల్, డిస్ట్రిబ్యూషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై షూఆల్స్ ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు. ఏపీలో రూ.300 కోట్లతో షూఆల్స్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. సోలమ్ గ్రూప్ గ్లోబల్ ఆపరేషన్స్ ఆఫీసర్ జీగాబ్ హాతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలో సోలమ్ యూనిట్ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్ షెల్ఫ్ లేబుల్స్ తయారీ విస్తరణకు మంత్రి ఆహ్వానించారు. శ్రీసిటీ ఎ÷-లాంట్ పనులు వేగవంతం చేస్తామని సోలమ్ సంస్థ పేర్కొంది. రూ.338 కోట్లతో శ్రీసిటీలో సోలమ్ ఈవీ ఛార్జర్ యూనిట్ నిర్మాణం జరగనుంది. ఆపై సాఫ్ట్-ఈపీఐ సీఈవో సుంగ్ మిన్ హ్వాంగ్, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్-సుంగ్ చోతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే మెటీరియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి ఐఐటీ సహకారంతో అడ్వాన్స్‌డ్ ఎపిటాక్సీ సెంటర్‌కు ఆహ్వానం పలికారు. ఏటా 500 మంది టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చే అకాడమీ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఈ సందర్భంగా సాఫ్ట్-ఈపీఐ సీఈవో తెలిపారు. కొరియా పర్యటనలో పెట్టుబడుల ఆకర్షణపైనా మంత్రి లోకేశ్ దృష్టి సారించారు.

# పేర్ని నానిలా పార్టీలు మారలేదు

పార్టీలు మారుతాడు. నా రక్తంలోనే కాషాయం ఉంది. ఒక మంత్రిగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోను అని హెచ్చరించారు. జగన్‌ను నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ తిట్టలేదు.. ఆయన వ్యతిరేక సిద్ధాంతాలపైనే మాట్లాడుతాను. సంకీర్ణ ప్రభుత్వంలో నేను మంత్రిని' అని చెప్పుకొచ్చారు. జగన్ ఒక నిలకడ లేని మనిషి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతి తొందర్లోనే పూర్తి అవుతుందన్నారు. రాజధానిపై జగన్ మాట్లాడటం చూస్తే అవగాహనా లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొన్ని చోట్ల మార్పు రావాల్సి ఉందని.. దానిపై కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ఏపీలో ఆరుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీసు శాఖలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. పలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు యువ ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ, వారికి కొత్త పోస్టింగులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

**బదిలీ అయిన అధికారులు, వారికి కేటాయించిన కొత్త బాధ్యతల వివరాలు:**

| అధికారి పేరు | పాత పోస్టింగ్ | కొత్త పోస్టింగ్ - బదిలీ అయిన స్థానం |
|---|---|---|
| నవజ్యోతి మిశ్రా | చింతపల్లి ఏఎస్పీ | ఓఎస్డీ (అడ్మిన్), మార్కాపురం జిల్లా |
| పాటిల్ దేవరాజ్ మనీశ్ | కాకినాడ ఏఎస్పీ | అదనపు ఎస్పీ (అడ్మిన్), తూర్పు గోదావరి జిల్లా (రాజమహేంద్రవరం) |
| మందా జావళి అల్ఫోన్స్ | నంద్యాల ఏఎస్పీ | ఓఎస్డీ (అడ్మిన్), పోలవరం జిల్లా |
| మనోజ్ రామనాథ్ హెగ్డే | రాజంపేట్ ఏఎస్పీ | ఓఎస్డీ (లా అండ్ ఆర్డర్), అమరావతి |
| రోహిత్ కుమార్ చౌదరి | తాడిపత్రి ఏఎస్పీ | అదనపు ఎస్పీ (అడ్మిన్), పల్నాడు జిల్లా |
| సుస్మిత | జంగారెడ్డిగూడెం ఏఎస్పీ | ఏఎస్పీ, నంద్యాల |

# బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# అభివృద్ధికి అడ్డుపడితే గుణపాఠం తప్పదు

ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మూసేసిన వీఆర్సీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పున: ప్రారంభించామని మంత్రి తెలిపారు. వీఆర్సీని తలదన్నేలా మరో 15 హైస్కూల్స్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని స్కూల్స్ సిద్ధం చేస్తామని వెల్లడించారు. వైసీపీ నేతలు వాటిపైనా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధికోసం, ఉనికి కోసం జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తే చెడ్డవారిగా మిగిలిపోతారని హెచ్చరించారు. పరిశుభ్రతతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా నెల్లూరులో స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఎపిలో విలేజ్ మార్ట్‌ల ఏర్పాటు

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఒక్కరోజే 7 విలేజ్ మార్ట్‌లు ప్రారంభించామని తెలిపారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని 29,750 రేషన్ షాపులను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి నాదెండ్ల మండిపడ్డారు. గ్రామీణ రేషన్ వ్యవస్థలో కార్పొరేట్ తరహా సంస్కరణలు తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా రేషన్ షాపులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 1,000 మినీ మార్ట్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఓపెన్ మార్కెట్ రేట్ల కంటే రూ.3 నుంచి రూ.4ల తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మిల్లెట్స్ పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతానికి 60 రకాల సరకులతో మీా మార్ట్‌లు ప్రారంభించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో 250 రకాల వస్తువులు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. విలేజ్ మార్ట్‌ల్లో కూడా త్వరలోనే డిజిటల్ పేమెంట్స్ అవకాశం కల్పిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# నగరపాలక సంస్థకు 32వినతులు.





### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .

**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 6 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 24మంది వినతులు సమర్పించగా, ఎనిమిది మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా సుందరయ్య నగర్ నందు త్రాగునీటిలో మురుగునీరు కలుస్తోంది పరిష్కరించాలని, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మురుగునీటి కాలువ బ్లాక్ అయ్యింది పరిష్కరించాలని, తుడా అపార్ట్మెంట్ నందు అనదికారికంగా గుడి నిర్మిస్తున్నారు పరిశీలించాలని, ఒకే ఇంటికి రెండు వాటర్ బిల్లులు వస్తున్నాయని, రైల్వే కాలనిలో రోడ్డు తవ్వి వదిలేశారు శుభ్రం చేయించాలని, వెంకటరమణ లేఔట్ నందు కాలువ పై జరుగుతున్న నిర్మాణాన్ని అడ్డుకోవాలని, పూల వీధిలో చెత్త తొలగించక పోవడం వలన పురుగులు పడి దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, మాలవ్యాజీ స్కూల్ పక్కన అంగన్వాడీ సెంటర్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మారుతీ నగర్ లో చెత్త తొలగించి, కాలువలు శుభ్రం చేయించాలని, ఈట్ స్ట్రీట్ లో బోరు మరమ్మతులు చేపించాలని కోరారు.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, రమణ, ఏసీపీ పార్వతి ప్రియ, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పట్ల బాధ్యతగా స్పందించాలి..!





### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 6 నంది పత్రిక** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులకు సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, జేసీ డా. నిధీమీనా, డిఆర్వో మల్లికార్జునుడు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలనలో.. పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణలో జిల్లా పనితీరు బాగుందని.. అర్జీల పరిష్కారంలో ఇంకా కొద్దిపాటి ఆలస్యంపై అన్ని శాఖకు అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన, నేరుగా అర్జీదారులతో మాట్లాడటం జరగాలన్నారు. పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

1) సికేదిన్నె మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన కొండయ్య.. తమ గ్రామానికి బస్సు సర్వీస్ నిలిపి వేశారని. ఆటోలు లేక ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని బస్సు సౌకర్యం కల్పించాలని అర్జీని సమర్పించారు.

2) చెన్నూరు మండలంకు చెందిన పి.సుబ్బన్న వృద్ధాప్య పెన్షన్ మంజూరు కొరకు జిల్లా కలెక్టర్ వారికి అర్జీని సమర్పించారు. 3) సికేదిన్నె మండలం కొలుమల పల్లెకి చెందిన ఆర్ పెద్ద మల్లారెడ్డి... కొలుమలపల్లె, జమాల్ పల్లె, ఇప్పపెంట గ్రామాలలోని పంట పొలాలలో 765 కేవీ ట్రాన్స్మిషన్ లైన్స్ వేస్తున్నారని ప్రభుత్వానికి ట్రాన్స్మిషన్ లైన్స్ వేయవద్దని విన్నవించుకున్నా కూడా లైన్స్ వేశారని.. ప్రస్తుతం ప్రభుత్వానికి లైన్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అర్జీని సమర్పించారు.

4) వీరబల్లి మండలానికి చెందిన బి. భాస్కర్ రెడ్డి.. వీరబల్లి సబ్ స్టేషన్ వెనకాల 1980 సం నుండి ఉన్న ఆశ్రమంలో 1994 లో నాటిన దేవత మరి చెట్టుని మీాణచీ సరస్వతిఏ కుంటి స్వామి అకారణంగా 18.06.2024 న నరికి వేయడం జరిగిందని.. విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, ఇంచార్జి డీపీవో వెంకటసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి జి.రాజ్యలక్ష్మి, డీఎస్ఓ రఘురాం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

### ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** : విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో ప్రజల అప్రమత్తత అత్యంత కీలకమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన సమావేశ మందిరంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... విద్యుత్ శాఖ విడుదల చేసిన భద్రతా సూచనలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉన్నందున రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపార సంస్థలు, నిర్మాణ రంగ కార్మికులు, ప్రజలందరూ విద్యుత్ పరికరాలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, దెబ్బతిన్న విద్యుత్ తీగలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే విద్యుత్ పనులను అర్హత కలిగిన సిబ్బందితో మాత్రమే చేయించాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని, పిల్లలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జాయింట్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వర్షం కురిపించాలని కోరుతూ శివుడికి సహస్ర ఘట్టాభిషేకం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 6 :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 20 రోజుల కాలమైంది. రైతులు చెరువుల కింద, ఎత్తిపోతల పథకాల కింద డ్రై సోయింగ్ విధానంలో వారిని సాగు చేశారు. మరి కొంతమంది రైతులు అధికంగా సోయాబీన్ చిక్కుడును సాగు చేశారు. చూద్దామంటే ఓ పెద్దపాటి వర్షం కూడా కురియడం లేదు. మేఘాలు మాత్రం అప్పుడప్పుడు అనే విధంగా కురిసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రైతులను మభ్యపెడుతున్నాయి. అప్పుడప్పుడు కాశింత వర్షం కు రియడం తప్ప పెద్దపాటి వర్షం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తమ పట్ల వరుణ దేవుడు కరుణించి పెద్ద వర్షం కురిసేలా కరుణించాలంటూ బండి ఆత్మకూరులోని శివాలయంలో శివయ్యకు సోమవారం నాడు సహస్ర ఘట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు తోపాటు రైతులు పలువురు యువకులు శివాలయం నుండి భాజా భజంత్రీల మధ్య కుందూ నదికి బయలుదేరి వెళ్లారు. అక్కడినుండి బిందెల ద్వారా శివాలయానికి నీళ్లు తీసుకొని వచ్చి లింగాకారుడైన శివయ్యకు జలాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ప్రారంభమైన ఈ జలాభిషేకం కార్యక్రమం నాలుగు గంటల పాటు కొనసాగింది. శివాలయంలో గర్భగుడి మునిగేంత వరకు భక్తులు నీటిని తెచ్చి జలాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం శివాలయంలో మహిళలు, రైతులు యువకులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శివయ్య తమ పట్ల కరుణించి, రైతుల మొర ఆలకించి వర్షం కురిపించాలని భక్తులు వేడుకున్నారు.



### అపరిశుభ్ర వ్యాపారాలపై ఉక్కుపాదం: కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### పి.ఆర్. వైన్స్‌కు రూ.10 వేలు జరిమానా



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరంలోని వాణిజ్య వ్యాపార సంస్థలు తమ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకుంటే, వారిపై ఉక్కుపాదం మోపక తప్పదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం మునగాలపాడు రోడ్డు, సంపత్ నగర్, సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్, అబ్బాస్ నగర్ వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పి.ఆర్. వైన్స్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత యాజమాన్యంపై రూ. 10 వేలు జరిమానా విధించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని వాణిజ్య వ్యాపారస్థులు తమ పరిసరాలను బాధ్యతగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకపోతే జరిమానా విధించడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, దుకాణాన్ని సీజ్ చేసే చర్యలు సైతం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫంక్షన్ హాల్స్, వైన్ షాపులు, గ్యారేజీలు, కార్ డెకరేటర్స్, టీ షాపులు తదితర వ్యాపార సంస్థల్లో శుభ్రత లోపాలు ఎక్కువ ఉన్నట్లు ఇప్పటికే గుర్తించామని, ఇకపై పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు శివశంకర్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మర్రిపాడు మండలంలో పర్యటించిన ఏ.పీ.ఫుడ్ కమిషన్ చైర్మన్



**మర్రిపాడు జులై 06నంది పత్రిక :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మర్రిపాడు మండలంలో పర్యటించారు.మొదట మర్రిపాడు లోని రేషన్ షాపును సందర్శించి స్టాకును పరిశీలించి,రేషన్ షాపు నిర్వాహకులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.అనంతరం మర్రిపాడు ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ద్వారా అందజేయబడుతున్న పదార్థాల నాణ్యత గురించి ఆరా తీశారు.మండలానికి విచ్చేసిన విజయ ప్రతాప్ రెడ్డిని విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు.తదుపరి నందవరం మోడల్ స్కూల్ ను సందర్శించి రికార్డులు పరిశీలించారు.మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి,సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.చివరగా డీ.సీ.పల్లి ప్రాథమిక పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి వారికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఫుడ్ కమిషన్ అధికారులు,ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్,సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు,మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# శాంతిరామ్ కళాశాలలో 'కంప్లీట్ కార్పొరేట్ రెడీనెస్' శిక్షణా కార్యక్రమం






**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**విద్యార్థులను కార్పొరేట్ రంగానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఉపాధి వికాస విభాగం ఆధ్వర్యంలో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం మరియు టాలెంట్ షైన్ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంప్లీట్ కార్పొరేట్ రియాడినేస్" వారంరోజుల సర్టిఫికేషన్ శిక్షణా కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యా పరిజ్ఞానంతో సరిపెట్టుకోకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.ఉపాధి వికాస విభాగం డీన్ డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల నిరంతరం వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్రీ సిద్దవటం సుదర్శన్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, రిజ్యూమ్ తయారీ, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ టెక్నిక్స్, కార్పొరేట్ ఎటికెట్, టైమ్ మేనేజ్‌మెంట్, వ్యక్తిత్వ వికాసం, ప్లేస్‌మెంట్ ప్రిపరేషన్, కెరీర్ ప్లానింగ్ తదితర అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. అలాగే ప్రముఖ కంపెనీల నియామక విధానాలు, ఇంటర్వ్యూలలో విజయవంతం కావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు.జూలై 6 నుంచి 11, 2026 వరకు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధి వికాస విభాగ సభ్యులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు, టాలెంట్ షైన్ ప్రతినిధులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో కార్పొరేట్ అవగాహన, ఆత్మవిశ్వాసం, ఉద్యోగ సన్నద్ధతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.



## శ్రీమోక్ష రామచంద్ర స్వామి దేవస్థానం నందు తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు





**నంద్యాల ప్రతినిధి. జూలై 06 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణం, బాల్కొండ హాల్ వద్ద ఉన్న శ్రీ మోక్షరామచంద్ర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 7వ తేదీ నుండి మూడు రోజులు ప్రముఖ ధార్మిక ప్రవచకులు, సంస్కృత పండితులు, భక్తిఛానల్ వ్యాఖ్యాత డాక్టర్ దివి హయగ్రీవాచార్యులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్తసమాజంచే ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు డి.మధు సుధన్ రావు, డి.రాంప్రసాద్, వీరన్న, రామ్మూర్తి, శ్రీనివాసులు, పవన్ కుమార్, శంతన్, మనోజ్, నవనీత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు





### ఎస్ఐఆర్ ఆవశ్యకతను గ్రహించి సహకరించాలి

### ఓటర్లకు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ఆవశ్యకతను గ్రహించి ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తపేటలోని 164వ పోలింగ్ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడిన ఆయన, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేసి, బీఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించడం లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, అనర్హులైన వారి పేర్లను గుర్తించి తొలగించేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు.బీఎల్వో ఇంటికి వచ్చినప్పుడు ఓటర్లు తమ వివరాలను ధృవీకరించి పూర్తి సహకారం అందించాలని సూచించారు. బీఎల్వోలు రెండు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వాటిని పూరించే విధానాన్ని వివరిస్తారని, అవసరమైతే వారే ఫారాలను పూరించడంలో సహాయం చేస్తారని తెలిపారు.ఓటర్లు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, అలాగే తల్లి, తండ్రి లేదా పూర్వీకుల 2002 సంవత్సరం నాటి ఓటరు నమోదు వివరాలు (దేశంలోని ఏ నియోజకవర్గానికి చెందినవైనా) సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తమ బీఎల్వో వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్ (హ్ట్జాం://వశ్రీవష్శీతీఖశ్రీంఖతీఎష్ట్ర.వఎఱ.స్త్రశీజ.ఱఅ/జూశీశ్రీ శ్రీఱఅస్త్రర్ఘ్‌ఱశీఅ) లో ఈపిక్ (ఈపిక్) నంబర్ నమోదు చేసి తెలుసుకోవచ్చన్నారు.ఇప్పటికే ఎన్యూమరేషన్ ఫారం తీసుకున్న ఓటర్లు ఫారాన్ని పూర్తిగా నింపి, ఫోటో అతికించి, ఆధార్ కార్డు ప్రతిని జతపరిచి, తమ సంతకం లేదా కుటుంబ సభ్యుల సంతకంతో వెంటనే సంబంధిత బూత్ లెవెల్ అధికారికి అందజేయాలని కోరారు.ఇంకా ఎన్యూమరేషన్ ఫారం తీసుకోని వారు తమ బూత్ లెవెల్ అధికారిని వెంటనే సంప్రదించి ఫారం తీసుకోవాలని, అవసరమైన వివరాలు పూర్తి చేసి, ఫోటో, ఆధార్ ప్రతిని జతపరిచి, సంతకం చేసి ఆలస్యం చేయకుండా బీఎల్వోకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరుని కూడా జాబితా నుంచి తొలగించబోరని, ప్రజలు ఎలాంటి అపోహలు లేదా ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఈఆర్వో స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.ఎం. శ్రీకాంత్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్2026 సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అమరావతి ఛాంపియన్‌షిప్2026 పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండర్-17, అండర్-23 విభాగాల్లో 12 క్రీడాంశాలతో ఈ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించి విజేతలకు మొత్తం రూ.91.90 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొంటూ, యువత పెద్ద ఎత్తున నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




# గడువులోపు పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారం

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### విభాగాధిపతే అర్జీదారుడితో స్వయంగా మాట్లాడాలి

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 10 అర్జీలు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలకు నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 10 అర్జీలు వచ్చాయి. అర్జీదారులచే సమస్యలను విన్నా కమిషనర్, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అర్జీదారులతో సంబంధిత విభాగాధిపతి స్వయంగా మాట్లాడాలని, సమస్యను నాణ్యతతో పరిష్కారించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, మేనేజర్ జునైద్, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.






# 12న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

## గోడపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 6 నంది పత్రిక:** జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఈ నెల 12 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో పీజీఆర్ఎస్ నిర్వహణా సమయంలో.. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోటీలకు సంబంధించిన గోడపత్రాలను జిల్లా కలెక్టర్ డం శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అండర్-17, అండర్-23 విభాగాల్లో బాలురు, బాలికలకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందన్నారు. ఎంపిక పోటీల్లో 100, 200, 400, 800, 1,500, 5,000 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో తదితర విభాగాల్లో ప్రతిభను పరీక్షించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను దృష్టిలో ఉంచుకుని ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు. తొలి శిబిరం జూలై 15 నుంచి 25 వరకు, రెండో శిబిరం జూలై 26 నుంచి ఆగస్టు 10 వరకు, మూడో శిబిరం ఆగస్టు 20 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఆగస్టు 29న జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎంపిక పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి షేక్ గౌస్ బాషా, జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, ఇంచార్జి డీపీవో వెంకటసుబ్బయ్య, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డీఎస్ఓ రఘురాం, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన డీఎస్పీ రామాంజి నాయక్



**వెలుగోడు, జులై 6 (నంది పత్రిక):** వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ ప్రాంగణం, కార్యాలయ గదులు, మౌలిక సదుపాయాలను పరిశీలించి, పరిశుభ్రతతో పాటు రికార్డుల నిర్వహణలో నాణ్యతను పాటించాలని సూచించారు. తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై డీఎస్పీ ఆరా తీశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ బి. సురేష్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకే 'సర్' కార్యక్రమం.





## ఓటరు నమోదు అధికారి శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 6 నంది పత్రిక** 167 - తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఓటర్ల జాబితా యొక్క ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటరు నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. సోమవారం ఎస్.టి.వి నగర్, ఎస్.జి.ఎస్. కళాశాల ఏరియా, ఆటో నగర్, ముత్యాల రెడ్డి పల్లి, 12,13 వార్డు సచివాలయం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, వారికి ఎన్యూమరేషన్ ఫారాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. 2002 తరువాత ఈ ప్రత్యేక ఓటర్ల సవరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్) కు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. మీకు ఇచ్చిన ఫారాలను పూర్తిగా నింపి వీలైనంత త్వరగా సంబంధిత సిబ్బందికి అందజేసి సహకరించాలని ఓటర్లకు సూచించారు.

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి. ఈ. లు మహేష్, లలిత, స్వర్ణ వార్డు కార్యదర్శులు, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి.

### ఆర్థిక సహాయం అందజేసిన ఆటో డ్రైవర్లు.





**బేతంచెర్ల జులై 6 ( నందిపత్రిక ).** బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రా మానికి చెందిన ఆకుల నటరాజు మద్దిలేటి (40 సం.లు ) కిడ్నీ సమస్యలతో అనారోగ్యంతో దాదాపు నెల రోజులుగా మంచానికే పరిమితమై, సోమవారం నాడు ఉదయం తన ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బేతంచెర్ల మండలం ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎ.మద్దిలేటి స్వామి మరియు ఆ సంఘం నాయకులు కార్యకర్తలు కలిసి హుటాహుటిన 5 వేల రూపాయలును, ఆటో కార్మికుల ద్వారా కలిసి వసూలు చేసి మృతుడు మద్దిలేటి నివాసమగు రంగాపురం లోగల ఇంటికి పోయి, మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం మతుడు భార్య రేఖ, కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలను అందజేసి కుటుంబానికి సంతాపం తెలిపారు. మృతుడు మద్దిలేటి కి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి యజమాని మరణించడంతో మృతుడి భార్య, ఇద్దరు కుమార్తెల రోదన చూపరులలో ప్రజల హృదయాలను కలచి వేసింది. ఆడపిల్లల చదువు మరియు పోషణ చాలా ఇబ్బందికరంగా ఉన్నది కనుక,ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్లకు బీమా సౌకర్యం కల్పించి,మృతుడి కుమార్తెలకు చదువు విషయంలో తగిన సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మద్దిలేటి స్వామి నాయకులు కార్యకర్తలు ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులు బాబు,రామస్వామి,కాసిం, సుబ్బరాయుడు, మధు, వెంకటప్ప, మాబు, సూరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీల్లో ' శ్రీ శాంతినికేతన్' విద్యార్థుల జైత్రయాత్ర

### రాష్ట్ర స్థాయికి నలుగురు ఎంపిక!



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 6 ( నంది పత్రిక )** నంద్యాల క్రాంతి నగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో అద్భుత ఘనత సాధించారు. జూలై 4న నంద్యాల ఎస్పీజీ మైదానంలో నిర్వహించిన షూటింగ్ బాల్ ఎంపిక పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 10వ తరగతికి చెందిన సుధీర్ కుమార్ రెడ్డి, ఎం. సంతోష్, మరియు 9వ తరగతికి చెందిన ఎం. శివనాయక్, ఎం. చరణ్ నాయక్ ఈ ఘనత సాధించిన వారిలో ఉన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాల కీర్తిని చాటిన ఈ విద్యార్థులను పాఠశాల చైర్మన్ సుధాకర్ సార్ ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ఇలాంటి ప్రతిభ చాటడం గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా విజేతలైన నలుగురు క్రీడాకారులకు చైర్మన్ సుధాకర్ చేతుల మీదుగా ఘనంగా మెమెంటోలు అందజేసి ప్రశంసించారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా వీరు ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ కోతలను అరికట్టాలి: సిపిఎం




**కొత్తపల్లి - నంది పత్రిక :** వేలపాల లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల వ్యవసాయానికి నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని అప్రకటిత విద్యుత్ కోతలను వెంటనే అరికట్టి వ్యవసాయ బావులు మోటార్లకు సక్రమంగా సరఫరా చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి స్వాములు సీనియర్ నాయకులు, సంజీవరాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సింగరాజు పల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గాలి వానను సాకుగా చూపి విద్యుత్ అధికారులు ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ కోతలు విధిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ శాఖ అధికారులకు గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఫోన్లు చేస్తే కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. మొక్కజొన్న పంట వర్షాలు రాక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బావులు బోర్ల కింద పంటలు నీళ్లు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయి. రాత్రి వేళల్లో విధించడం వల్ల ప్రజలు దోమల దాటికి నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుంది అన్నారు. గ్రామాల్లో కుళాయిలకు విద్యుత్ కోతల వల్ల నీళ్లు రావడంలేదని ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అప్రకటిత విద్యుత్ కోతలను అరికట్టి క్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్. దాసు పి. ఏసన్న జి. దాసు పాల్గొన్నారు.

## రూ.70 వేలు లంచం.. ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన చేర్యాల తహసీల్దార్

సిద్దిపేట జిల్లాలో ఒక ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. చేర్యాల తహసీల్దార్‌గా విధి నిర్వహణలో ఉన్న కొర్రా దిలీప్ నాయక్, రూ.70,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు సోమవారం అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నాగపురి గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించి 11 నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి) దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం ఫిర్యాదుదారుడి నుంచి తహసీల్దార్ ఈ లంచం డిమాండ్ చేశారు. జమున కనకమ్మ మరియు ఇతరుల పేర్లపై ఉన్న 30 గుంటల భూమికి సంబంధించిన పనుల నిమిత్తం ఆయన ఈ మొత్తాన్ని తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం చేర్యాలలోని తన కార్యాలయంలోనే దిలీప్ నాయక్ లంచం తీసుకుంటుండగా, పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దిలీప్ నాయక్‌ను అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రతి అర్జీని పరిష్కరిస్తాం

### - తాహసిల్దారు ఉమారాణి

**కొత్తపల్లి - నంది పత్రిక. :** అధికారుల దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని తప్పకుండా పరిష్కరిస్తామని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్తానిక కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని మండల వివిధ శాఖల అధికారులతో కలసి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చేందుకు ప్రతి అధికారి కృషిచేయాలన్నారు. అదేవిధంగా పీజీఆర్ఎస్లో భాగంగా భూమి సర్వేకోసం ఇద్దరు రైతులు, బర్త్ సర్టిఫికెట్ కోసం ఒకరు ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు.

## సదాపురం మండల ఇన్చార్జిగా వెల్లుల మధుసూదన్ శర్మ

### మధుసూదన శర్మకు బీజేపీ పార్టీలో కొత్త భాధ్యతలు



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కొన్ని జిల్లాలలో సీనియర్ నాయకులకు మరియు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే భారతీయ జనతా పార్టీ నాయకులకు కొత్త బాధ్యతలను అప్పగించి రాష్ట్రములో పార్టీ బలోపేతానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ గారు తనదైన శైలిలో వెళుతున్నారు. ఈ కార్యక్రమములో భాగము కర్నూలు జిల్లాలో అన్ని మండలాలకు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ గారు నూతనముగా అన్ని మండలాలకు ఇంచార్జీలను నియమించడం జరిగింది. అందులో భాగముగానే ఆదోని పట్టణములోని బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ గారిని సాదాపురం మండలానికి ఇంచార్జీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ నా మీద నమ్మకముంచి సాదాపురం మండలానికి ఇంచార్జీగా నియమించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ గారికి మరీ ముఖ్యంగా ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారు నాపై నమ్మకం ఉంచి బిజెపి పార్టీలో చేరిన రోజునుండి కూడా మా అమరావతి నగర్ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించడం మొదలుకుని జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అనే విషయాలను ఎప్పటికప్పుడు నాకు తెలియచెబుతు ఆదోని బిజెపి పార్టీలో మరీ ముఖ్యంగా సాదాపురం మండలానికి ఇంచార్జీగా నియమించడములో ప్రత్యేక చొరవ చూపించిన మా నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అన్నగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని మధుసూదన శర్మ తెలిపారు. అలాగే యువకుడు ఉత్సాహవంతుడు అయిన సాదాపురం మండల అధ్యక్షులు బి.ఉషారాజు గారితో కలిసి పార్టీ కార్యక్రమాలను మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను పేదలకు చేరవేయడానికి ఉషారాజు గారితో కలిసి పనిచేస్తానని మధుసూదన శర్మ తెలిపారు.

## పక్కనే ఉన్న ఆంధ్రాను చూసి కర్ణాటక చాలా నేర్చుకోవాలి: కేంద్రమంత్రి కుమారస్వామి

అభివృద్ధి విషయంలో కర్ణాటక ప్రభుత్వం పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను చూసి నేర్చుకోవాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయడంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. సోమవారం బెంగళూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి విషయానికి వస్తే, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్‌లోని నాయకులంతా ఏకతాటిపై నిలుస్తారని కుమారస్వామి ప్రశంసించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో ఏపీ చూపుతున్న చొరవను కర్ణాటక ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# వెలుగోడు కెనరా బ్యాంక్‌లో సిబ్బంది నిర్లక్ష్యం: రైతుపై రూ.10,000 అదనపు వడ్డీ భారం!

### సమయానికి వడ్డీ కట్టినా సిస్టమ్‌లో లేట్ ఎంట్రీ

### ప్రశ్నించిన విలేఖరి మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి నిర్లక్ష్యపు సమాధానం.





**వెలుగోడు, జూలై 06 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని స్థానిక కెనరా బ్యాంక్ సిబ్బంది చేసిన చిన్న పొరపాటు ఓ సామాన్య రైతు పాలిట శాపంగా మారింది. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒక రోజు తేడాతో సదరు రైతుపై ఏకంగా పదివేల రూపాయల అదనపు వడ్డీ భారం పడిన సంఘటన వెలుగుచూసింది.

**అసలేం జరిగిందంటే?:** వెలుగోడుకు చెందిన కొడావత్ శంకర్ నాయక్ అనే కస్టమర్ తన క్రాప్ లోన్ (పంట రుణం) రెన్యువల్ కోసం గత ఏడాది 07-07-2025 నాడు బ్యాంకుకు వచ్చి రూ.6,800 వడ్డీ సొమ్మును చెల్లించారు (ఇందుకు సంబంధించిన కెనరా బ్యాంక్ డిపాజిట్ రసీదు 1004600740.జేపీజీ, పత్రికకు లభ్యమైంది). అయితే, బ్యాంక్ సిబ్బంది ఆ రోజు కాకుండా మరుసటి రోజు అనగా 08-07-2025 (ఎనిమిదో తేదీ ఏడో నెల) నాడు సిస్టమ్‌లో అప్‌డేట్ చేశారు.ఈ ఒక్క రోజు ఆలస్యం కారణంగా సదరు రైతు ఖాతాకు ఏకంగా రూ. 10,000 అదనంగా వడ్డీ భారం పడింది. "బ్యాంకు నియమ నిబంధనల ప్రకారం నేను కరెక్ట్ టైమ్‌కే వడ్డీ కట్టాను.. మీ సిబ్బంది ఆలస్యంగా ఎంట్రీ చేస్తే ఆ పదివేల రూపాయల అదనపు భారాన్ని నేనెందుకు భరించాలి?" అని బాధితుడు బ్యాంకు అధికారులను లబోదిబోమంటూ ప్రశ్నిస్తున్నాడు. మేనేజర్ నిర్లక్ష్యపు సమాధానం: ఈ విషయమై 'నంది పత్రిక' విలేఖరి కెనరా బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తిని వివరణ కోరగా, ఆయన అత్యంత నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. "మా చేతుల్లో ఏమీ లేదు, ఆర్.బి.ఐ రూల్స్ ప్రకారమే మేము నడుస్తాము" అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడి చేతులు దులుపుకున్నారు. తప్పు బ్యాంక్ సిబ్బంది వైపు పెట్టుకుని, పేద రైతుపై అదనపు భారం వేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఈనెల 8న నంద్యాల శ్రీనివాస సెంటర్‌లో డా. వైఎస్సార్ విగ్రహ పునఃప్రతిష్ట.. విజయవంతం చేయండి:

### ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పిలుపు



**నంద్యాలసిటీబ్యూరో జులై 6( నంది పత్రిక )** "నంద్యాల పట్టణంలో ఈనెల 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మే నెలలో నంద్యాల శ్రీనివాస సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందేనని ఆయన గుర్తు చేశారు. విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తామే బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. గతంలో శ్రీనివాస సెంటర్‌లో ప్రజల సమక్షంలో చెప్పిన విధంగానే.. ఈనెల 8న వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని భారీ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గంలోని వైఎస్సార్ అభిమానులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ సంక్షేమ పథకాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు."

## ఓటరు సవరణ గడువును పెంచాలి: మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో జులై 6 ( నంది పత్రిక )** "రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా.. ఓటర్లు తమ ఎన్యుమరేషన్ పత్రాలను సమర్పించేందుకు కేటాయించిన గడువును వెంటనే పొడిగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఓటర్లు తమ పత్రాలను బీఎల్‌ఓ లకు అందించడంలో కొంత జాప్యం జరుగుతోందని.. అయితే అధికారులు మాత్రం డిజిటలైజేషన్‌లో వాస్తవాలను ఒకలా, క్షేత్రస్థాయి పరిస్థితులను మరోలా చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఎన్యుమరేషన్ పత్రాలను సమర్పించడానికి కేవలం 8 రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉందని.. ఇంత తక్కువ సమయంలో ప్రక్రియ పూర్తి కావడం కష్టమని ఆయన పేర్కొన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించి ఓటరు నమోదు, సవరణ గడువును పెంచాలని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు."

## కేఎంసి నూతన కమిషనర్‌గా భవాని ప్రసాద్ బాధ్యతల స్వీకరణ..!

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

**కడప బ్యూరో చీఫ్, జూలై 6:** కడప నగరపాలక సంస్థ (కేఎంసి) నూతన కమిషనర్‌గా పి. భవాని ప్రసాద్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి మార్గదర్శకాలను స్వీకరించారు.అనంతరం సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ.. కడప నగరాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన పౌర సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.



## శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు:

# దేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి





**నంద్యాల సిటీ బ్యూరో జూలై 6 ( నంది పత్రిక )** శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల , జిల్లా యువజన , ఎన్ .ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో దేశభక్తుడు, ప్రముఖ విద్యావేత్త, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థుల దైవప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమాని జిల్లా యువజన అధికారి ఐజయ్య గారు, కళాశాల ప్రతినిధులతో కలిసి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. భారతదేశ సమగ్రతకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు అనన్య సామాన్యం: జిల్లా యువజన అధికారి ఐజయ్య ఈ సందర్భంగా ఐజయ్య విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ...

"భారతదేశ సార్వభౌమాధికారాన్ని, జాతీయ సమగ్రతను కాపాడటంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోషించిన పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా, కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయస్కుడైన వైస్ ఛాన్సలర్‌గా విద్యా రంగంలో ఆయన తెచ్చిన సంస్కరణలు ఎంతో ప్రాధాన్యత కలిగినవి. దేశ పురోగతి అనేది యువత చేతుల్లోనే ఉందన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలి. నేటి తరం కేవలం వ్యక్తిగత ఎదుగుదలకే పరిమితం కాకుండా, దేశభక్తిని, క్రమశిక్షణను అలవర్చుకోవాలి. సమాజంలో ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటూ, నిస్వార్థ సేవ చేయడానికి ముందుకు రావాలి. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి జీవితాన్ని, ఆయన పడిన శ్రమను నిరంతరం స్మరించుకుంటూ, నవభారత నిర్మాణంలో యువత అంతా భాగస్వాములు కావాలి," అని పిలుపునిచ్చారు.



**ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి: డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి** అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి సిద్ధాంతాలను కొనియాడారు. "శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జీవితం, ఆయన ఆశయాలు, నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన చేసిన పోరాటం నేటి యువతరానికి నిరంతర స్ఫూర్తిదాయకం. విద్యార్థులు కేవలం మార్కులు, ర్యాంకుల కోసమే పరిమితం కాకుండా, విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు సాధిస్తూనే నైతిక విలువలను, సామాజిక బాధ్యతను కాపాడుకోవాలి. సమాజ శ్రేయస్సు కోసం, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. సమాజ సేవ చేసే మార్గంలో ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సరే... ధైర్యంగా నిలబడి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నీ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి. విద్యార్థులంతా దేశ సేవలో పునరంకితం కావడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి," అని పేర్కొన్నారు.

**ఘన సత్కారం – బహుమతుల ప్రదానం:** ఈ సందర్భంగా విద్యా, సామాజిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న జిల్లా యువజన అధికారి ఐజయ్య ను కళాశాల యాజమాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించింది. అనంతరం, ఈ వేడుకల పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఐజయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక-అధ్యాపకేతర బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కి పుష్పాంజలి ఘటించారు. దేశ ప్రగతికి, సామాజిక సేవకు కట్టుబడి ఉంటామని విద్యార్థులంతా ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## నంద్యాలలో టెట్ -2026 ఉర్దూ మీడియం స్టడీ మెటీరియల్

# పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో జూలై 06 ( నంది పత్రిక )**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నంద్యాలలోని రాజారెడ్డి ఫంక్షన్ హాల్‌లో టెట్ -2026 (ఉర్దూ మీడియం) సి.ఇ.డి.ఎమ్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ మరియు ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయన తన చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉర్దూ మీడియం విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఈ స్టడీ మెటీరియల్‌ను రూపొందించి ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పోటీ పరీక్షల్లో రాణించి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫిరోజ్, రామచంద్రరావు , అంజద్ భాషా, సబిహా పర్వీన్, మునియార్ ఖలీల్ , దస్తగిరి, రఫీ అహ్మద్, అస్మద్దీన్ , మిద్దె ఉసేని, రఫీ, ఆరిఫా భాను , అబ్దుల్లా అజీజ్ , భాను, పిట్టల హనీఫ్, గోవింద నాయుడు, జిల్లెల్ల శ్రీరాములు స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, విద్యావేత్తలు మరియు పెద్ద సంఖ్యలో ఉర్దూ మీడియం విద్యార్థులు పాల్గొన్నారు.






### "గ్రామీణ స్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**విజయవాడ, బ్యూరో చీఫ్ జూలై 06: నంది పత్రిక** దెందులూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించి, క్రీడా రంగంలో దెందులూరు నియోజకవర్గాన్ని ముందంజలో నిలుపుతూ, గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు తో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తమ కార్యాలయానికి విచ్చేసిన ప్రియతమ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి సాప్ చైర్మన్ రవి నాయుడు పూల గుచ్ఛాన్ని అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

**నియోజకవర్గ క్రీడాభివృద్ధిపై కీలక చర్చ:** ఈ ఆత్మీయ సమావేశంలో దెందులూరు నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన,పలు క్రీడా మైదానాల ఆధునీకరణపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభావంతులైన యువతీ యువకులను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేసేలా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మరిన్ని సరికొత్త క్రీడా ఈవెంట్లు, శిక్షణ శిబిరాలను చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శాప్ చైర్మన్ రవి నాయుడు ని కోరారు.

దీనిపై సాప్ చైర్మన్ రవి నాయుడు సానుకూలంగా స్పందిస్తూ.. దెందులూరు నియోజకవర్గంలో యువతకి, క్రీడా రంగానికి పూర్తి ఊతం ఇస్తామని, రాబోయే రోజుల్లో సంస్థ తరపున మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను కేటాయించి యువతకు అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి భరోసా ఇచ్చారు..



# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా తణుకులో ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం





## జంతువులకు, ప్రజలకు టీకాలు, అవగాహన అత్యవసరం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకు: బ్యూరో చీఫ్ జూలై 6, నంది పత్రిక** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పశు ఆరోగ్య సంస్థ, తణుకు వెటర్నరీయన్ల శిక్షణ కేంద్రం నందు సోమవారం ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరుకాగా, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, 1885 జూలై 6న శాస్త్రవేత్త లూయిా పాశ్చర్ తొలిసారిగా ర్యాబిస్ వ్యాక్సిన్‌ను ఒక బాలుడిపై విజయవంతంగా ప్రయోగించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూలై 6ను ప్రపంచ జూనోసిస్ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో జంతువుల పట్ల ప్రేమతో పాటు సరైన అవగాహన కూడా ఉండాలని, జంతువులు మనుషుల మధ్య సంబంధాల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పెంపుడు కుక్కలు, పిల్లులు, ఇతర జంతువులకు తప్పనిసరిగా సమయానుకూలంగా టీకాలు వేయించాలని సూచించారు. వీధి కుక్కలు, కోతులు, పిల్లులు లేదా ఇతర జంతువులు కరిచిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రి లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ర్యాబిస్ వ్యాక్సిన్, అవసరమైతే పాముకాటు వ్యతిరేక టీకా వంటి చికిత్సలు వెంటనే తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా అవసరమైన టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. పెంపుడు జంతువులతో అనుబంధం ఎంత ముఖ్యమో, వాటి ఆరోగ్యం, పరిశుభ్రత, సమయానుకూల టీకాలు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని అన్నారు. బర్డ్ ఫ్లూ, ఆంత్రాక్స్ వంటి జూనోటిక్ వ్యాధులను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, పరిశుభ్రత పాటించడం, జంతువులను తాకిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్ క్యాలెండర్ ప్రకారం టీకాలు వేయించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వీధి కుక్కల సంతానం నియంత్రణ, ర్యాబిస్ నివారణ కోసం తణుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో ప్రత్యేక స్ట్రీట్ డాగ్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కేంద్రంలో వీధి కుక్కలకు ర్యాబిస్ టీకాలతో పాటు స్టెరిలైజేషన్ నిర్వహిస్తూ వాటి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పశుసంపద అభివృద్ధి, పశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పశుసంపద అభివృద్ధి ద్వారా గ్రామీణ కుటుంబాల ఆదాయం పెరిగి ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పశువైద్యుల ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు ర్యాబిస్ టీకాలు వేయడం జరిగింది. తదుపరి జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రూపొందించిన డాక్యుమెంటరీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు ఆరోగ్య సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వాకాని ప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కోటిలింగరాజు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ లంక కనక సుధాకర్, తణుకు ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి ఆర్ఎంఓ డా. సాయి బాలాజీ, జీకే హాస్పిటల్స్ డా.తంగిరాల నాగేంద్ర, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, తహసీల్దార్ డి.వి.ఎస్.ఎస్. అశోక్ వర్మ, స్థానిక కూటమి నాయకులు చిత్తూరు సాయిబాబా, స్వర్ణలత, పరిమి వెంకన్నబాబు, జంతు ప్రేమికులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సీఎం పర్యటన ఏర్పాట్లలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలి

### ప్రతి అంశంలో ఖచ్చితమైన సమాచారం, నాణ్యమైన ప్రజెంటేషన్ ఉండాలి

### అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో సిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, జూలై 06(నంది పత్రిక):–** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, పూర్తి సన్నద్ధతతో పనిచేసి ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనకు సంబంధించిన నోట్స్‌లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అధికారులు అత్యంత క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వివరాల నమోదు, స్పెల్లింగ్, డ్రాఫ్టింగ్ లేదా ఇతరత్రా లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్ది, సవరించిన సమాచారాన్ని తక్షణమే సమర్పించాలని సూచించారు. స్టాళ్ల ఏర్పాటు, ఫ్లెక్సీల రూపకల్పన, ప్రదర్శించనున్న అంశాలు, ముఖ్యమంత్రికి సమర్పించనున్న బ్రీఫింగ్ నోట్స్‌ను కూడా వెంటనే సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు సంబంధించిన గణాంకాలు పూర్తిగా ఖచ్చితంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా భూగర్భ జలమట్టాలు, గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, సామాజిక భద్రత పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలు, బంగారు కుటుంబం, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల వివరాలను పలుమార్లు పరిశీలించి సరైన సమాచారాన్నే సమర్పించాలని సూచించారు. హౌసింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్లు, రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్ల వంటి వ్యక్తిగత లబ్ధిదారుల వివరాలను అత్యంత జాగ్రత్తగా ధృవీకరించాలని ఆదేశించారు. యాక్షనబుల్ పాయింట్స్‌లో ప్రతి అంశానికి కొలిచే విధంగా స్పష్టమైన గణాంకాలు ఉండాలని తెలిపారు. మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, మిర్చి ఉత్పత్తి, పండ్ల తోటలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, పరిశ్రమల సంఖ్య, 500 ఎంఎస్ఎంఈల ద్వారా కల్పించిన ఉపాధి తదితర వివరాలను స్పష్టమైన సంఖ్యలతో సమర్పించాలని సూచించారు. అలాగే సబ్‌సెక్టార్ వారీగా జివిఎ, జిల్లా 15 శాతం వృద్ధిరేటుకు సంబంధించిన వివరాలను గ్రాఫ్‌ల రూపంలో కాకుండా స్పష్టమైన గణాంకాలతో పొందుపరచాలని ఆదేశించారు. టూరిజం, జలహారతి, ప్రకృతి వ్యవసాయం, స్మార్ట్ వాటర్ మానిటరింగ్, సహకార రంగ కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, సమయపాలనతో, తమ శాఖ అంశాలపై సంపూర్ణ అవగాహనతో పనిచేసి సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎరువుల దుకాణాలపై మెరుపు దాడులు.

### ఆదోని మండల వ్యవసాయ అధికారి బివిజి సుధాకర్.

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఈ రోజు ఆదోని మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి ఆదోని పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సెవెన్ హిల్స్ ఫర్టిలైజర్స్, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ నందీశ్వర ట్రేడర్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, పాడేగల్ మురళీధర్, శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్, శ్రీ బసవేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను పరిశీలించి ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలు మరియు నిబంధనల అమలును తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్ వద్ద 94,874 రూపాయల విలువ గల యూరియాను స్టాక్ రిజిస్టర్ అప్డేట్ లేనందున తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది అదేవిధంగా ఎరువుల వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను ప్రకారం తప్పనిసరిగా యూరియా మరియు డిఏపి ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా క్రయ విక్రయాలు జరపాలని , స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచిస్తూ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.





# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, నాణ్యత, శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



## పీజీఆర్ఎస్‌లో 147, రెవెన్యూ క్లినిక్‌లో 50 దరఖాస్తుల స్వీకరణ

## ప్రతి అర్జీని నిర్దేశిత గడువులో పరిష్కరించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 6, నంది పత్రిక** జిల్లాలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత బాధ్యతతో పరిశీలించి, వేగవంతంగా, నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో పాటు జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఏ. అప్పారావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి వై. దోసిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించి ముగింపు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యం, అలసత్వానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రత, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఒకే సమస్యపై పదేపదే దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం అనంతరం సంబంధిత దరఖాస్తుదారుకు సమాచారం అందించడంతో పాటు సమస్య పూర్తిగా పరిష్కారమైందో లేదో కూడా ధృవీకరించాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 147 దరఖాస్తులు, రెవెన్యూ క్లినిక్‌లో 50 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉండి మండలం పెదపుల్లేరు గ్రామానికి చెందిన రైతు కలిదిండి సీతారామచంద్ర రాజు తనకు ఉన్న రెండు ఎకరాల భూమిలో రీసర్వే సమయంలో 19 సెంట్లు తక్కువగా నమోదయ్యాయని, పలుమార్లు సర్వే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తిరిగి రీసర్వే నిర్వహించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మొగల్తూరు మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన మంతెన నరసింహారాజు జీవనాధారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

వీరవాసరం మండలం తోలేరు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు తన 25 సెంట్ల వ్యవసాయ భూమి సరిహద్దు గట్టును పొరుగు రైతు మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడని, రీసర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి తన భూమిని రక్షించాలని కోరారు. పాలకోడేరు మండలం మైప గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామానికి వచ్చే వంటకాలువలో సాగునీరు సక్రమంగా అందడం లేదని, రొయ్యల చెరువుల యజమానులు మోటార్ల ద్వారా నీటిని మళ్లించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన బి.గణేశ్వరరావు వృద్ధాప్యం కారణంగా ఉపాధి లేక జీవనం సాగించడం కష్టంగా మారిందని, తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

**వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సూచనలు**

వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేని వారు తమ మండల స్థాయిలోని అధికారులకు నేరుగా దరఖాస్తులు అందజేయవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**పీజీఆర్ఎస్ పనితీరుపై సమీక్ష**

అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. కొన్ని శాఖల పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను గుర్తించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించి నూతన ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. తొలి దశలో రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ శాఖలకు సంబంధించిన వివరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేస్తున్నామని చెప్పారు. మూడు నెలల వరకు డేటాను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, తదుపరి పీజీఆర్ఎస్ సమావేశం నాటికి ఆడిట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అర్జీదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



## అమరావతి ఛాంపియన్షిప్ - 2026 బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**అమరావతి బ్యూరో జులై 6 నంది పత్రిక** అమరావతి ఛాంపియన్షిప్ 2026 బ్రోచెర్ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ నాగరాణి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆగస్టు 29 వ తేదీ నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా అమరావతి ఛాంపియన్షిప్ ఎస్ ఏ ఏపీ సేఫ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలు జూలై 15వ తేదీ నుండి ఆగస్టు 26 వరకు నిర్వహించటం అన్నారు. ఈ పోటీలు రెండు కేటగిరీలలో అండర్ ఏజ్ 17, అండర్ ఏజ్ 23 బాలబాలికల విభాగంలో 12 ఆటలలో పోటీలు నిర్వహించబడనని అన్నారు. ఈ పోటీలు మూడు స్థాయిలలో నిర్వహించటం జరుగుతుందని మొదటగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించి గెలుపొందిన విజేతలు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనవచ్చని అన్నారు. చివరగా రాష్ట్రస్థాయిఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు మెడల్స్ తో పాటు, నగదు బహుమతి 91 లక్ష 90 వేలు రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి పి. ప్రభాకర్, పశ్చిమగోదావరి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్. మోహన్ దాస్, వున్నారు.

## దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం




**సిరివెళ్ల** సిరివెళ్ల మండలంలోగల కోటపాడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమానికి పూజారి ప్రసాద్ శర్మ హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు,ప్రత్యేక పూజలు,సంప్రదాయ ఆచారాల మధ్య అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ నంద్యాల జిల్లా ధర్మ ప్రచారక్ నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. సరస్వతీ దేవికి విశేష పూజలు నిర్వహించి,అనంతరం చిన్నారులకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ మరియు వేద సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో 40 మంది చిన్నారులకు పలకలు,బలపాలు అందజేసి అక్షరాభ్యాసం నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. తదనంతరం స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులందరికీ స్వీట్లతోపాటు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పూజారి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ ప్రతి చిన్నారి చదువులో రాణించి,ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బాల నాగమణి,ఉపాధ్యాయులు సలోమీ,మల్లికా బాయి,శంకర్,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్తు కోతలపై రైతుల ఆందోళన



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలం లోని కొక్కెరంచ మజార గ్రామమైన నాగంపల్లి గ్రామ రైతులు విద్యుత్తు కోతలతో సోమవారం గోకవరంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట ఆందోళన చేపట్టారు. ఇప్పటికె రైతన్నలు వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతన్నలకు విద్యుత్తు కోతల రూపంలో మరో ఎదు రుదెబ్బతగులుతుందని వాపోతున్నారు. బోరు, బావుల క్రింద సాగుచేసిన పంటలకు విద్యుత్తు కోతలతో మోటర్లు ఆడకపోవడంతో పొలాలకు సాగునీరు అందడంలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి 9 గంటల విద్యుత్తు సరఫరాలో కనీసం 2 గంటలు కూడ సరఫరా కావాడంలేదని విద్యుత్తు అధికారుల ముందు వాపోయారు. సబ్ స్టేషన్ అధికారులు విద్యుత్ శాఖ ఏడికి ఫోన్ చేసి విషయం తెలపగా ఒకటి, రెండు రోజుల్లో పూర్తిగా మారమ్మతులు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్తు సరఫరా చేస్తామని ఏడి రమేష్ చెప్పడంతో వారు వెనుదిరిగారు. ఇందులో రైతులు రమణయ్య, లింగస్వామి, నాగసుబ్బయ్య, శేఖర్, మొక్షేశ్వరుడు,మధు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి.

### ఆదోనిలో మరో మూడు ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

### మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహమ్మద్.

**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** కర్నూల్ యం.పి. బస్తిపాటి నాగరాజు తో డయల్ యువర్ యం.పి. కార్యక్రమంలో ఫోన్ చేసి మాట్లాడిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆదోనిలో మరో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలో ప్రైవేటు పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ఫీజుల పట్టిక ఏర్పాటు, పేరెంట్స్ మీటింగులు ఖచ్చితంగా నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన యం.పి. వలసలు మరియు వెనుకబాటుకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఆదోని ప్రాంతంలో ఉన్నత పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్ల నిర్మాణానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ప్రత్యేకంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరియు ప్రైవేటు పాఠశాలల దోపిడీ గురించి కర్నూల్ జిల్లా కలెక్టర్ కలిసి మాట్లాడతానని స్పష్టం చేశారు.మీ కృషి ఫలించి ఆదోని ప్రాంతానికి నూతన విద్యా సంస్థలు రావాలని మరియు ప్రైవేటు పాఠశాలల దోపిడీ ఆగాలి అని యం.పి. బస్తిపాటి నాగరాజు అభినందనలు తెలిపారు మరియు కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషిని అభినందించారు నూర్ అహ్మద్.



# ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...!

### స్వయం సహాయక సంఘాల సభ్యులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

**కడప, బ్యూరో చీఫ్ జూలై 6 నంది పత్రిక :** భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటన ద్వారా కోరారు.ఇప్పటికే ఎన్యుమరేషన్ ఫారం (ఈఎఫ్) పూరించిన వారు ఆలస్యం చేయకుండా తమ ఆర్పీ/యానిమేటర్ ద్వారా లేదా నేరుగా బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి అందజేయాలని సూచించారు. ఫారం సమర్పించని



పక్షంలో డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు నమోదుకాకపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంకా ఫారం పూరించని వారు వెంటనే ఆర్పీ, యానిమేటర్ సహాయంతో పూర్తి చేసి బీఎల్ఓకు సమర్పించాలని సూచించారు. ఫారం పూరించేందుకు బీఎల్ఓ అందించిన ఈఎఫ్ ఫారం, పాస్పోర్ట్ సైజు ఫోటో, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (ఐచ్ఛికం), అలాగే 2002లో కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదై ఉంటే వారి వివరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. 2002 నాటి ఓటరు వివరాలు తెలియకపోయినా, అప్పట్లో ఓటు వేసిన గ్రామం లేదా పట్టణం పేరు తెలిస్తే బీఎల్ఓ సహకారం అందిస్తారని పేర్కొన్నారు.ఫారంలో పుట్టిన తేదీ, తల్లిదండ్రుల వివరాలు, మొబైల్ నంబర్ వంటి వ్యక్తిగత వివరాలను పూర్తిగా నమోదు చేయాలని, ఓటరు లేదా కుటుంబంలోని వయోజన సభ్యుడి సంతకం లేదా బొటనవేలు ముద్ర తప్పనిసరిగా ఉండాలని, ఫోటో సక్రమంగా అతికించి పూర్తి చేసిన ఫారాన్ని బీఎల్ఓకు అందజేయాలని సూచించారు.ఇంకా ఓటరుగా నమోదు కాని అర్హులు అవసరమైన గుర్తింపు పత్రాలు, ఫోటోతో బీఎల్ఓను సంప్రదించి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, అందరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ప్రజా అర్జీలను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలి



### పిజిఆర్ఎస్ కు 325 దరఖాస్తులు

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

**నంద్యాల బ్యూరో, జూలై, 06(నంది పత్రిక):–** ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరిస్తున్న ప్రతి అర్జీని నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) ద్వారా ప్రజల నుండి స్వీకరిస్తున్న ప్రతి అర్జీని అత్యంత నాణ్యతతో, అర్జీదారుడు పూర్తిగా సంతృప్తి చెందేలా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు కేవలం అర్జీలను క్లోజ్ చేయడం కోసం కాకుండా, సమస్య మూలాల్లోకి వెళ్లి అర్జీదారుడు మెచ్చేలా, శాశ్వత పరిష్కారం చూపేలా నాణ్యతతో పని చేయాలన్నారు. గతంలో పరిష్కారమయ్యాక కూడా దరఖాస్తుదారులు అసంతృప్తితో మళ్లీ సమర్పించిన (రీఓపెన్) అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అవి పదే పదే రీఓపెన్ కాకుండా తగిన కృషి చేయాలన్నారు. ప్రతి అర్జీకి నిర్దేశించిన కాలపరిమితి లోపే నాణ్యమైన రీతిలో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, అర్జీదారులకు జవాబుదారీతనంతో సేవలు అందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిఆర్ఓ స్పష్టం చేశారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 177 అర్జీల స్వీకరణ** భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని డిఆర్ఓ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 177 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు



సంబంధించినవి 3, అడంగల్ సవరణలకు సంబంధించినవి 5, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22–ఎ భూములకు సంబంధించినవి 12, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 50, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్కు సంబంధించినవి 73, సర్వే, రీ–సర్వేలకు సంబంధించినవి 31, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 3గా ఉన్నాయని డిఆర్ఓ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) నంద్యాల పట్టణానికి చెందిన సి.లక్ష్మి తనకు ఎలాంటి సొంత ఇల్లు లేదని తనకు ప్రభుత్వం నుండి సొంత ఇల్లు ఇప్పించగలరని కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు సమర్పించారు.

2) డోన్ మండలం, కామగనికుంట్ల గ్రామానికి చెందిన వడ్డె కుంచెపు మద్దయ్యకు గ్రామ పొలిమేరలో సర్వే నెం.381/బి2లో 0.10 సెంట్లు, 383/3లో 0.42 సెంట్లు, 383/4లో 0.29 సెంట్ల భూమిని ఆన్లైన్ లో నమోదు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కు అర్జీ అందజేశారు. 3) మిద్దూరు మండలం, మాసాపేట గ్రామానికి చెందిన అక్బర్ బాషాకు సర్వే నెం.136లో 3.16 సెంట్ల భూమి కలదని, కానీ రీసర్వేలో 2.64 సెంట్ల స్థలం మాత్రమే ఆన్లైన్ లో నమోదు అయ్యిందని మిగతా భూమిని ఆన్లైన్ ఎక్కించగలరరని కోరుతూ డిఆర్ఓ కు దరఖాస్తు ఇచ్చారు.

# శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ సేవలకు ఇక బ్రేక్.

### ఉద్దేశపూర్వకంగానే అడ్డుకున్న టీడీపీ నేతలు..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

**నంద్యాల సిటీ బ్యూరో జులై 6 ( నంది పత్రిక )** నంద్యాల ప్రజల గుండెల్లో మరో సేవా సంస్థ మూతపడింది..! రాజకీయ కక్షసాధింపుల మధ్య.. ఒక అద్భుతమైన ప్రజా సేవకు బ్రేక్ పడింది..! దాదాపు 28 ఏళ్లుగా నంద్యాల ప్రజలకు సేవలందిస్తూ.. అండగా నిలిచిన శిల్పా సేవాసమితి ఆశయాల పై.. అధికార పక్షం రాజకీయాల ముళ్ళకంచె వేసింది..! నంద్యాల నడిబొడ్డున పేద, మధ్యతరగతి వర్గాలకు నమ్మకమైన ఆదర్శంగా నిలిచిన "శిల్పా సహకార్ సూపర్ మార్కెట్" ఇకపై కనిపించదు.. సేవలందించదు..! పంతాలు.. పట్టింపులు.. రాజకీయ కక్షల మధ్య ఈ సూపర్ మార్కెట్ను బలవంతంగా మూసివేయించారంటూ.. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల ప్రజలకు సేవ చేయలేకపోతున్నామంటూ మీడియా సాక్షిగా క్షమాపణలు కోరారు..! "28 సంవత్సరాలుగా మా నాన్నగారు శిల్పా మోహన్ రెడ్డి గారు నంద్యాల ప్రజల కోసం ఈ సేవా సమితిని నడిపారు. 23 ఏళ్లుగా పాడుబడిపోయిన మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ను మా సొంత ఖర్చులతో రిపేర్



చేసి.. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఒక సహకార సూపర్ మార్కెట్ను ఏర్పాటు చేశాం. 2009 నుంచి ఏ రోజూ, ఏ ప్రభుత్వం కూడా దీనిపై కక్ష సాధింపులు చేయలేదు. కానీ ఈరోజు.. కేవలం మాపై ఉన్న రాజకీయ కక్షతోనే ఉద్దేశపూర్వకంగా ఖాళీ చేయించారు. నంద్యాల ప్రజలారా.. మమ్మల్ని క్షమించండి.. మీకు ఇకపై మేము ఈ సేవలు అందించలేకపోతున్నాం..." రాజకీయ కక్షలు నాయకుల మధ్య ఉండాలి.. కానీ పేదల పొట్ట కొట్టేలా మారకూడదు. శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ మూతపడటంతో.. కేవలం ఒక బోర్డు మాత్రమే పడిపోలేదు.. అక్కడ నమ్ముకుని బతుకుతున్న 45 మంది పేద మహిళల ఉపాధి రోడ్డున పడింది..! ఆ కుటుంబాల దీనస్థితికి ఎవరు సమాధానం చెప్తారు? ఇదేనా మీ అభివృద్ధి? గతంలో డాక్టర్ వైఎస్సార్ కళ్యాణమండపం ద్వారా పేదలు కేవలం 5 వేల నుండి 9 వేలకే పెళ్లిళ్లు చేసుకునేవారు. కానీ దాన్ని చేజిక్కించుకుని, ఈరోజు ఆ ఫీజును అక్షరాలా లక్షన్నరకు పెంచేసి పేదల రక్తాన్ని పిండుతున్నారు..! చేతనైతే సేవ చేయండి.. అంతేకాని.. సేవ చేసేవాళ్లకు డ్డుపడకండని శిల్పా రవి రెడ్డి మండిపడ్డారు. ఐపీఎల్ వేలాన్ని తలపించేలా.. కేవలం శిల్పా సేవాసమితిని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ వేలం పాటలు సాగాయని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన మార్కెట్ యార్డ్ స్థలాన్ని.. ఎకరాకు కేవలం వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్లు లీజుకు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏంటి? వక్ఫ్ భూములను ముస్లింల సంక్షేమానికి వాడకుండా.. ఎస్పీ కార్యాలయానికి ఇవ్వడం ఎంతవరకు సబబు? మీకు అంతగా కావాలంటే.. మీ పార్టీ కార్యాలయం కోసం చూసుకున్న నూనెపల్లె మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎస్పీ ఆఫీస్కు ఇవ్వొచ్చు కదా అని శిల్పా రవి రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ప్రజలకు జరిగే సేవ శాశ్వతంగా ఉండిపోతుంది. ఒక మంచి వ్యవస్థను కూల్చేసి సాధించే రాజకీయం ఎవరికి లాభం? 45 మంది మహిళల కన్నీళ్లు.. వేలాది మంది నంద్యాల ప్రజల ఆవేదన.. ఎటు దారితీస్తుంది? నంద్యాల ప్రజల గుండెల్లో రేగిన ఈ మంటకు.. అధికార పక్షం సమాధానం చెప్తుందా? "సేవను ఆపడం రాజకీయం అనిపించుకోదు.. కక్షసాధింపు మాత్రమే అవుతుందన్నారు!"

### గుంటూరు లాలుపురంలో 'మీ మార్ట్' ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**లిగుంటూరు, బ్యూరో చీఫ్ జూలై 6 నంది పత్రిక** గుంటూరు జిల్లా లాలుపురం గ్రామంలో సోమవారం పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ మీ మార్ట్ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమంగా మీ మార్ట్ లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 29,750 రేషన్ దుకాణాలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం అదే రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో వెయ్యి మీ మార్ట్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టుగా లాలుపురం గ్రామంలో 50 రకాల నిత్యావసర వస్తువులతో మీ మార్ట్ను ప్రారంభించామని త్వరలో వాటిని 250 రకాల వస్తువులకు విస్తరిస్తామని తెలిపారు మార్కెట్లో ఉన్న ధరల కంటే ప్రతి వస్తువును సుమారు రూ.5 వరకు తక్కువ ధరకు ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు కార్యక్రమంలో పత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు మరియు జాయింట్ కలెక్టర్ కూటమీ నాయకులు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి





## ప్రతి అంశంలో సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలి బనగానపల్లెలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**బనగానపల్లె/నంద్యాల, జూలై 06(నంది పత్రిక):-** ఈ నెల 9వ తేదీన బనగానపల్లెలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాన్, ముఖ్యమంత్రి పర్యటన ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌తో కలిసి హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ప్రజావేదిక, పార్కింగ్ ప్రాంతాలు, తహసీల్దార్ కార్యాలయం, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించే ప్రదేశాలను సందర్శించి ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, ప్రతి ఏర్పాటును అత్యంత నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి చిన్న లోపానికీ తావు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సభకు వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు, షామియానాలు, కూర్చునే ఏర్పాట్లు, తగిన బ్యారికేడింగ్ తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సులభంగా రాకపోకలు సాగించేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. పోలీసు, రెవెన్యూ, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి ఏర్పాటును నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రి బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించనున్న నేపథ్యంలో కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను తెలుసుకోనున్నందున రైతుల సమావేశం సజావుగా సాగేలా వేదిక, సమావేశ నిర్వహణ, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలను పకడ్బందీగా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి, కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ఉచిత విద్యుత్ కు విద్యుత్ శాఖ మోకాలు అడ్డు

### కాలం చెల్లిన ట్రాన్స్ఫారాలూ ఇబ్బందులు పడుతున్న రైతులు పట్టించుకోని విద్యుత్ శాఖ ఇంజనీర్లు ట్రాన్స్ఫరంలో ఫీజులు పోయిన రైతులే వేసుకోవాలి... క్రిస్టిపాడు రైతుల అవస్థలు





**కోవెలకుంట్ల జులై 6నందిపత్రిక** రైతులకు 9గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం. ఇది మా హామీ ఎన్నికల సమయాల్లో రైతులకు ప్రభుత్వాలు ఇచ్చేమాట ఇది .అయితే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 9గంటల ఉచిత విద్యుత్ ను అందిస్తున్నారు.కానీ స్థానిక విద్యుత్ సిబ్బంది, ఇంజనీర్ల నిర్లక్ష్యం వల్ల పథకం నీరుగారిపోతుంది. దింతో రైతులు ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారు. 9 గంటల విద్యుత్ కు సరిపడా సప్లై లేక రైతులు అవస్థలు పడుతున్నారు. క్రిస్టిపాడు గ్రామానికి కోవెలకుంట్ల విద్యుత్ స్టేషన్ నుండి గుళ్ళదుర్తి సబ్ స్టేషన్ హరివారం ఫిడర్ ద్వారా మూడులైన్ల విద్యుత్ సప్లై చేస్తున్నారు. గ్రామంలో కుందూనది వెంబడి రైతులు వ్యవసాయ విద్యుత్ మోటార్లు వేసుకొని పంటలు సాగు చేస్తున్నారు.అయితే సప్లై ని క్రమ పద్దతిలో అందించాల్సిన ట్రాన్సఫరాలు కాలం చెల్లినవి కావడంతో విద్యుత్ వదిలిన కొద్ది సేపటికే ఫ్యూజులు పోతున్నాయని రైతులు వాపోయారు. దీనిపై విద్యుత్ ఇంజనిర్లకు కంప్లైంట్ చేసిన పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.రైతుల అవస్థలు, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయాల్సిన అవసరం ఉంది.కాలం చెల్లిన ట్రాన్స్ఫారం తో అవస్థలు పడుతున్నాం.. రైతు మొలక లక్ష్మీరెడ్డి నేను మా సోదరులం ఉన్న పొలంలో ప్రతి యేటా వరి వేస్తాం. అయితే 3ఫేస్ సప్లై సమస్యతో ప్రతి రోజు ఇబ్బందులు పడుతున్నాం. విద్యుత్ శాఖ అధికారులు మాకు కొత్త ట్రాన్స్ఫారం ఇవ్వాలి.

# ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

### ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్



**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 6 నంది పత్రిక** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న కేరళ కు చెందిన నాసర్ కెఎన్ ఎలియాస్ నాసర్ భాయ్ (53) పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అద్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ మార్గ నిర్దేశకత్వంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ లు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కేరళ కు చెందిన నాసర్ కెఎన్ ఎలియాస్ నాసర్ భాయ్ తమిళనాడు లోని కోయంబత్తూరు జిల్లా మెట్టుపాలయంలో ఉంటూ ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇతనిపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ సిఫారసు చేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఇతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇతను ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. ఇతనిపై ఆరు ఎర్రచందనం కేసులు ఉన్నాయి. ఇతనిపై పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

# వైసీపీకి బిగ్ షాక్..

## టీడీపీలో చేరిన మైనార్టీ యువనేత సుల్తాన్ బాషా





### గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ సుల్తాన్ బాషా మరో 80 కుటుంబాలు

**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో వైయస్సార్ పార్టీ వీడి 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ 80 కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలో తెలుగుదేశం పార్టీ కండువాలు వేసుకొని చేరినాడు సుల్తాన్ భాష మాట్లాడుతూ రాజకీయాలను వ్యాపారంతో చేస్తున్నటువంటి వారికి అభివృద్ధి చేయడం ఏమిటో తెలియదు శ్రీశైలం నియోజకవర్గం లో ఎన్డీఏ ప్రభుత్వం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి చొరవతోని జరుగుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమం చూసి అందులో తను బాగా చూడు కావాలని టిడిపి పార్టీ సుల్తాన్ భాష తన బంధుమిత్రులు స్నేహితులు తన అనుచరులతో టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీద కండువాలు వేసుకొని టిడిపి పార్టీలో చేరడం జరిగింది అదేవిధంగా ఎమ్మెల్యే పుట్ట రాజశేఖర్ రెడ్డి నీ సుల్తాన్ భాష తన అనుచరులు గజమాలతో సత్కరించడం జరిగింది శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులోని ముస్లిం మైనార్టీలు టిడిపి పార్టీలో సుల్తాన్ భాష చేరడం ప్రారంభం మాత్రమే ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు శ్రీశైల నియోజకవర్గం మొత్తం టిడిపిలో చేరడానికి ఎంతో మంది సుముఖంగా ఉన్నారు అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్ లలో టిడిపి అభ్యర్థులను విజయం దిశగా నడిపించవలెనని కోరడమైనది

**ఆత్మకూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రామాలయ పూనం నిర్మాణ భూమి పూజ** ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో నంద్యాల జిల్లా ఆత్మకూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రామాలయ పూనం నిర్మాణానికి ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఆవరణలో నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఏపీఎస్ఆర్టీసీ పై అధికారులతో మాట్లాడి పర్మిషన్ తీసుకురావడం జరిగింది రామాలయ పూనం భూమి పూజ నిర్మాణాన్ని శాస్త్రతకంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షుడు వేణుగోపాల్ టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు టిడిపి సీనియర్ నాయకుడు ఆత్మకూరుమాజీ సర్పంచ్ కంచర్ల గోవింద్ రెడ్డి టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# మహానందిలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు విరాళం



**మహానంది,జూలై 06 (నంది పత్రిక ):-** మహానంది పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద పథకానికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కోసం భక్తులు విరాళం అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..కడపకు చెందిన గురజాల బాలనాగిరెడ్డి, సావిత్రి దంపతులు కూరగాయలను నిల్వ చేసే రూ.4.5 లక్షల విలువైన కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటులో భాగంగా దాతలు ముందుకు వచ్చారన్నారు.ఎల్ విజయభాస్కరరెడ్డి ఇన్కమ్ టాక్స్ కమిషనర్,జయశిల్ప దంపతులు కే.నారాయణరెడ్డి తెలంగాణ ఎస్పీ హరిత,లతో కలిసి రూ.2 లక్షలు అడ్వాన్స్ గా అందజేశారన్నారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివార్ల దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఈవో పేర్కొన్నారు.



# పూర్వ విద్యార్థి దాతృత్వం వెలకట్టలేనిది

**పోరుమామిళ్ల, జూలై 6: (నంది పత్రిక )**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిద్దవరం పూర్వ విద్యార్థి కాకర్ల వెంకట బాలకృష్ణ & శ్రీమతి విశాలాక్షి గారు సిద్దవరం ఉన్నత పాఠశాలకు 110,000/- విలువచేసే =. వా. ప్లాంటును సమకూర్చడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. గంగయ్య సార్ గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గారు మాట్లాడుతూ వెంకట బాలకృష్ణ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని తను పుట్టినటువంటి గ్రామానికి, తను చదువుకున్న బడికి తమకు ఉన్నంతలో శక్తి మేరకు పాఠశాలకు 110000/- విలువచేసే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచినీటిని అందించటం సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వాటర్ ప్లాంట్ దాత శ్రీ కె. వెంకట బాలకృష్ణ - ప్రముఖ సాఫ్ట్వేర్ ఉద్యోగి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదువుకొని మంచి స్థితిలో ఉండాలని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల శ్రమను గుర్తుచేసుకొని చక్కగా చదువుకొని విద్యార్థులు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని తెలియజేశారు.మరొక దాత డాకాల బాలచంద్ర-సాఫ్ట్వేర్ ఉద్యోగి గారు2027వ సంవత్సరంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా 15000/-,10000/-,5000/-,నగదు బహుమతులు ప్రకటించి, మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాలలో 7 వరకు చదివానని మాకు అప్పట్లో సరైన వసతులు లేక పంచాయతీ ఆఫీస్ లో బడి ఉండేదని ఇప్పుడు ప్రతి పాఠశాలలో మంచి మౌలిక వసతులు ఉన్నాయని, నేడు పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించడం శుభ పరిణామం అన్నారు. శ్రీ బి. రామమోహన్ రెడ్డి మరియు శ్రీ యస్. భాష గారు ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో పాఠశాలలో 7వతరగతి వరకే ఉండేదని పాఠశాలను ఉన్నత పాఠశాల గా మార్చడానికి గుత్తి రెడ్డి రమణారెడ్డి గారిని, అప్పటి ఉపాధ్యాయులు కదీర్ భాష సార్ గారి సేవలను కొనియాడుతూ ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడం వల్ల విద్యార్థుల తాగునీరుకు ఇబ్బందిగా ఉందని గమనించి గ్రామంలోని పెద్దలు ఉద్యోగస్తులు అందరం కలిసి బడికి కావలసిన కనీసవసతులను, దేవాలయాలను సుందరీకరించుకోవాలని మేమంతా కలిసి ఈ కార్యక్రమాలు చేస్తున్నామని తెలియ జేస్తూ, విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తే వారికి కావలసిన స్నాక్స్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగినది. మేమంతా ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థుల మేనని మీరు కూడా బాగా చదువుకొని మాలాగా సహాయ సహకారాలు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు . కార్యక్రమం అనంతరం దాతలను పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దవరం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆలయ మాజీ చైర్మన్ తల్లి వర్ధంతి కి మాజీ ఎమ్మెల్యే నివాళి



**బనగానపల్లె జులై 6నందిపత్రిక** బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, నందవరం దేవస్థానం మాజీ చైర్మన్ పి ఆర్ వెంకటేశ్వర రెడ్డి,పి ఆర్ మురళీ రెడ్డి ల తల్లి వెంకట సుబ్బమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా సోమవారం బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి నందవరం గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో వైసీపీ బనగానపల్లె ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,అంబటి రవి రెడ్డి, అల్లె సురేష్ రెడ్డి,చిట్టి,సుబ్బారెడ్డి, లెక్చరర్ రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పలు వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు నేడు ఆసుపత్రిలోని పలు వార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం, వైద్య సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ప్రతి రోగికి సంబంధించిన ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు ( ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ) అన్ని మాడ్యూల్స్ లో తప్పనిసరిగా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని వైద్యుల, సిబ్బందిని ఆదేశించారు. రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స, పరీక్షలు, మందుల వివరాలు, డిశ్చార్జ్ వరకు ప్రతి సమాచారం ఈ హెచ్ ఆర్ లో సక్రమంగా నమోదు చేయడం ద్వారా వైద్య సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించవచ్చని తెలిపారు.అలాగే సాంకేతిక లోపాలను అడిగి తెలుసుకునీ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది ఈ హెచ్ ఆర్ నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, ప్రతి రోగి వివరాలు ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ హెల్త్ విధానంలో ఈ హెచ్ ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వార్డుల్లోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గారితో పాటు డిప్యూటీ సి యస్ ఆర్ ఎం ఓ డా వి పద్మజ, డా వెంకటరమణ, అసోసియట్ ప్రొఫెసర్,రామాంజనేయులు, ఆర్ ఎం ఓ డా క్లింటన్ మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్ర కృష్ణ క్రియేషన్స్ బ్యానర్ చలనచిత్రానికి క్లాప్స్ కొట్టిన కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని ఎన్.ఆర్.పేటలో సోమవారం ఇందిర కృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న నూతన చలన చిత్రానికి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తొలి షాట్‌కు క్లాప్ కొట్టి చిత్రీకరణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలుగు సినీ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని, కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఇటువంటి చిత్రాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చిత్ర నిర్మాతలు, దర్శకుడు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు తెలియజేస్తూ ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు, అభిమానులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## నేడు -శిరివెళ్లలోకుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

### పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా రేబిస్ టీకా వేయించండి



**సిరివెళ్ల (నంది పత్రిక)** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా -శిరివెళ్ల మండల కేంద్రంలోని పశువైద్య ఆసుపత్రిలో నేడు పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ దస్తగిరి తెలిపారు. శిరివెళ్ల ప్రాంతంలోని పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రేబిస్ టీకా వేయించి రేబిస్ వ్యాధి బారిన పడకుండా రక్షించుకోవాలని ఆయన కోరారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 5.97 లక్షల యాంటీ రేబిస్ టీకాలను అందుబాటులో ఉంచిందన్నారు. పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుక్కలకు ఉచితంగా టీకాలు వేయించడంతో పాటు ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా చేరవేయాలని డాక్టర్ దస్తగిరి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ భీమవరం అసిస్టెంట్ డైరెక్టర్గా టీ మోహన్ రాజ్ బాధ్యతలు

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 6, నంది పత్రిక** జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం, భీమవరం, అసిస్టెంట్ డైరెక్టర్ గా టి.మోహన్ రాజు నేడు పదవి బాధ్యతలు స్వీకరణ. డిపిఆర్ఓ కార్యాలయం, భీమవరంలో సహాయ సంచాలకులగా టి.మోహన్ రాజు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులో డి పి ఆర్ ఓ గా పనిచేస్తున్న టి. మోహన్ రాజుకు పదోన్నతి కల్పించి జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం, భీమవరంలో సహాయ సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు టి.మోహన్ రాజు సహాయ సంచాలకులుగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న టి. నాగేశ్వరరావుకు డిపిఆర్ఓగా పదోన్నతి కల్పించి ఎన్టీఆర్ జిల్లా, జిల్లా పౌర సంబంధాధికారిగా నియమించారు. ఈ సందర్భంగా టి.మోహన్ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ సమర్థవంతంగా, అంకితభావంతో విధుల నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఏఈఐఇ వి. వరప్రసాద్ డివిజనల్ పి ఆర్ ఓ వి. శేఖర్, ఏపీఆర్ఓ సత్యనారాయణ రాజు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, టైపిస్ట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పి. రవితేజ రికార్డ్ అసిస్టెంట్ డి. సోమరాజు, వీడియో గ్రాఫర్ పి. వై రత్నాకర్,టెక్నికల్ సబర్డినేట్ పి.వీరభద్రం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి, అభినందనలు తెలియజేశారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 109 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 109 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**



1) కర్నూలు కు చెందిన బళ్ళారి భరత్, బళ్ళారి శ్రీవాణి లు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, నా భర్తకు ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించిరూ.50 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆదోని మండలం, మాంత్రికి గ్రామానికి చెందిన ధనేశ్వరి ఫిర్యాదు చేశారు.

2)రూ.10 లక్షల రుణం తీసుకుని, నెలకు రూ.21 వేల చొప్పున 39 నెలలు చెల్లించినప్పటికీ ఇంకా రూ.8 లక్షలకు పైగా బకాయి ఉందంటూ కర్నూలు గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ఒక ఫైనాన్స్ కంపెనీ తమను మోసం చేస్తోందని కర్నూలు, జోహారాపురంకు చెందిన సయ్యద్ ఖలీల్ ఫిర్యాదు చేశారు.

3) గొందిపర్ల సమీపంలో ఉన్న తన 7 ఎకరాల 65 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా, మోసం చేసిన కోటేశ్వరుడు పై చర్యలు తీసుకోవాలని కర్నూల్ మండలం, పంచలింగాల గ్రామానికి చెందిన రఘుపతి ఫిర్యాదు చేశారు.

4) ఎన్నికల విధుల్లో పరిచయమైన ఓ అంగన్‌వాడీ టీచర్, మరికొందరి సహకారంతో తనను హనీ ట్రాప్ చేసి నిరంతరం బ్లాక్‌మెయిల్ చేస్తోందని, తనకు న్యాయం చేయాలని కోసిగి చెందిన రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు.

5) నా భర్త ఉప్పరి వెంకటరమణ మద్యం సేవించి వచ్చి నన్నూ , పిల్లలను వేధిస్తూ నా పై హత్యాయత్నానికి కూడా పాల్పడ్డాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు, అబ్బాస్ నగర్ కు చెందిన మహేశ్వరి ఫిర్యాదు చేశారు.

6) తన భర్తకు చెందిన 68 ఎకరాల ఆస్తిని మొదటి భార్య పిల్లలు స్వాధీనం చేసుకుని, రెండో భార్య అయిన నాకు, నా కుమారుడికి వాటా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, న్యాయం చేయాలని నందవరం మండలం, మాచాపురం గ్రామానికి చెందిన ఆగోలి సరోజమ్మ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, షేక్ ఇస్మాయిల్ , మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు.. ఎండుతున్న పంటలు

### వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు ముఖం చాటేసిన వరుణ దేవుడు ఆగిపోయిన పంటల ఎదుగుదల కరుణించని వరుణుడు... దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

**జూపాడు బంగ్లా: జులై:6 : (నంది పత్రిక )** జూపాడుబంగ్లా మండలంలో రైతన్నలు మెట్ట భూముల పైన వర్షాల మీద ఆధారపడి సాగు చేసి పండించిన పంట మీద జీవనాధారం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలోనే ఖరీఫ్ సాగు పై గంపెడాశలు పెట్టుకున్న రైతన్నలకు కన్నీళ్లు మిగులుతున్నాయి. వర్షాలు కురవకపోవడంతో చేసేది ఏమీ లేక తమ బతుకులును తలుచుకొని దేవుడా నివే దిక్కంటూ వర్షం కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తూ కాలం గడుపుతున్నారు. వర్షాకాలంలో మండుతున్న ఎండలకు రైతులు సాగు చేసిన ఖరీఫ్ పంటలు పంటల ఎదుగుదల ఆగిపోయి ఎండ ముఖము పడుతున్నాయి.



జూన్ నెల మొదటి వారం చిరుజల్లు తప్ప పంటలకు సరిపోను వర్షాలు కురువకపోవడంతో వేల రూపాయలు పంట పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఎదుగుదల ఆగిపోయి ఎండు ముఖం పడుతున్నాయి. వరుణ దేవుడు కరుణించకపోవడంతో ఎండుతున్న పంటలు రైతన్న కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రైతన్నల చూపులన్నీ ఆకాశం వైపే వర్షం కోసం ఆశతో ఎదురు చూస్తున్నాయి. వర్షం ముఖం చాటేయడంతో రైతన్నల పరిస్థితి వర్ణ తీతముగా మారింది. రెండు మూడు రోజుల్లో వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిస్తే సగము పంటలైన దక్కుతాయని రైతన్నలు ఆశతో ఆకాశం వైపు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో మాత్రం వరుణుడి కరణ లేదు. వాన జల్లులు కురిసి మొహం చాటేశావి. రైతులు ఎంతో ఆనందపడి వేల రూపాయలు అప్పు చేసి మొక్కజొన్న, కంది తదితర పంటలు సాగు చేశారు. ముందు మురిపించిన వర్షం మొహం చాటేయడంతో వాన కాలంలోనూ ఎండా కాలాన్ని తలపిస్తున్న ఎండలకు పంటలన్ని ఎండిపోతున్నాయనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండనగా వాననక ఎప్పుడూ మట్టితో ఉంటూ తమ కడుపుతో పాటు పదిమంది కడుపు నింపడం కోసం నిత్యం శ్రమించే అన్నదాతకు నేడు ఎంత కష్టం వచ్చినా కూడా ఎక్కడ తలవంచగా తనను నమ్ముకున్న కుటుంబం కోసం కూలి పనులకు వెళుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిస్తే కానీ పంటలు పండే పరిస్థితులు లేవని రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు వర్షాలు లేక ఎండు మొహం పడుతున్నాయి. వర్షాలు కురిస్తేనే పంటలు లేకుంటే మాకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. రైతన్నలు ఆశతో ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.

# ప్రజల సమస్యల వేగవంతంగా పరిష్కరించాలి

### అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కార్యక్రమంతో పాటు ప్రతినెల మొదటి సోమవారం నాడు నిర్వహించే ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ఫిర్యాదులను స్వీకరిస్తున్న సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని, పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని సూచించారు. అధికారులందరూ క్రమం తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరవ్వాలని, గైర్హాజరును ఉపేక్షించకుండా, చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని, పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితుల్లో, అందుకు గల కారణాలను పూర్తిగా వివరించడంతో పాటు, తీసుకోబోయే చర్యలపై కూడా అర్జీదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, మరియు భూసమస్యలతో పాటు ఇతర చట్టపరమైన ఫిర్యాదులను, వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం నిర్ణీత గడువులోగా వేగంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బాధితులకు తక్షణ న్యాయం చేకూర్చేందుకు, అధికారులు, సిబ్బంది నిరంతరం క్రియాశీలకంగా పనిచేయాలని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. లోకనాథ్, జిల్లా సామాజిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన, జిల్లా విద్యాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లును వచ్చే వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలి






## ఏపీ మహిళా సమాఖ్య

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం 11 గంటలకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మ చేపట్టడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి నగర కార్యదర్శి వి భారతి అధ్యక్షత వహించక ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహిళా సమాఖ్య ఎస్ గిడ్డమ్మ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి పి శ్రావణి రెడ్డి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ చట్టం 'నారీ శక్తి వందన్ అధినీయం 2023' (యన్ యస్ వి ఏ 2023) లోని నిబంధనలను సవరించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగాఏపీ మహిళా సమాఖ్య (ఎన్ యఫ్ ఐ బ్ల్యూ ) డిమాండ్ చేస్తున్నాం వచ్చే పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33% సీట్ల రిజర్వేషన్ కల్పించాలనే సుదీర్ఘ కాలంగా పోరాటాలు చేస్తూ చట్టబద్ధత కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియమ్' (ఎన్ యస్ వి ఏ ) 2023 అమలుకు సంబంధించిన ఒక ముఖ్యమైన సమస్యను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము. గత వారం రోజులుగా ప్రతి జిల్లాలో నియోజక వర్గాల వారిగా ప్రజభిప్రాయాన్ని సేకరించి వారి నుండి స్వీయ సంతకాలు సేకరించి వారి అభీష్టాన్ని కూడా మీ దృష్టికి తెస్తున్నాము, యన్ యస్ వి ఏ 2023 చట్టం అమలు కోసం "జనగణన (సెన్సస్)" మరియు "నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)" అనే రెండు షరతులతో ఆమోదించబడింది. దీని అర్థం జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయినప్పుడు మాత్రమే ఎన్ యస్ వి ఏ అమలు చేయబడుతుంది. అయితే, ఈ ప్రక్రియలు ప్రస్తుతం నిరవధికంగా ఆలస్యమవుతున్నాయి. యన్ యస్ వి ఏ తో జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజనను ముడిపెట్టడం అనవసరమని, దశాబ్దాలుగా దీని కోసం పలు మార్లు పలు రూపాలలో పోరాడుతున్న భారతీయ మహిళలకు ఇది ఖచ్చితంగా అన్యాయం చేస్తుందని మా మహిళా సమాఖ్య (యన్ యఫ్ ఐ బ్ల్యూ ) బలంగా భావిస్తోంది. జనాభాలో దాదాపు సగభాగంగా ఉన్న మహిళలను పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల వంటి నిర్ణయాధికార సంస్థలకు ఇంకా దూరంగా ఉంచడం వల్ల ప్రజాస్వామ్యం అర్థరహితంగా మారుతుంది. కాబట్టి, యన్ యస్ వి ఏ నుండి జనగణన మరియు నియోజకవర్గాల పునర్విభజన నిబంధనలను వేరు చేస్తూ (డి-లింక్ ), ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేసేలా రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ఒక కొత్త సవరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వానికి మీ కార్యాలయం ద్వారా తగిన సిఫార్సులు/నివేదికను పంపవలసిందిగా కోరుతున్నాము. రాబోయే అన్ని ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమల్లోకి వచ్చేలా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపడుతుందని ఆశిస్తున్నాము. దేశంలోని సగం జనాభా ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశంపై మీరు సానుకూలంగా స్పందించి, మా వినతిని ఉన్నతాధికారులకు మరియు కేంద్ర ప్రభుత్వానికి చేరవేస్తారని ఆశిస్తున్నాము ధర్నా అనంతరం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ సిరిని కోరగా కలెక్టర్ డాక్టర్ సిరి మేడం స్పందిస్తూ మీరు ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహిళా సమాఖ్య నాయకురాలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు జిల్లా సహాయ కార్యదర్శి కోడుమూరు సులోచనమ్మ ఆశాబేగం రేణుక సోఫియా సులోచనమ్మ ఆదిలక్ష్మి దేవి భాయ్ మునెమ్మ రబియా కరీమున్ని నాగరత్నమ్మ మరియమ్మ మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశ్న రావణ్‌పై రాజద్రోహం కేసు అప్రజాస్వామికం

### కూటమి కక్ష సాధింపులకు నిదర్శనం తక్షణమే ఉపా చట్టం కేసు ఉప సంహరించాలి - ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్,




**కర్నూల్ సిటీ నంది పత్రిక** యుట్యూబర్ ప్రశ్న రావణ్‌పై అత్యంత నిరంకుశ ఉపాచట్టం కేసు నమోదు చేయడంఅప్రజాస్వామికమని, కేవలం ప్రశ్నించారనే నెపంతోనే కక్ష పూరితంగా పెట్టిన ఈ కేసులను తక్షణమే ఉపసంహరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు.రావణ్ పై పెట్టిన ఉప చట్టాన్నిఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, నగర కార్యదర్శి శ్రీనివాసులు, బిసన్న ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సీ అశోక్ లు మాట్లాడుతూ , ఈ కేసు ఆధారంగా తమకు ఎదురు మాట్లాడితే ఎంతకైనా తెగించి వారిని జైల్లో పెడతామనే హెచ్చరికను చంద్రబాబు ప్రభుత్వం ఆదేశించినట్లుగా కన్పిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఇలాంటి చర్యలకు దిగడం తగదని, ఇది కక్ష సాధింపు చర్యలేనని వారు తప్పుపట్టారు. దేశంలో ఎక్కడైనా విమర్శలు చేసిన వారిపై ఉపా చట్టం ఉపయోగించిన దాఖలాలు లేవని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారంలో ఉన్న పవన్ కల్యాణ్ ఇతరులను ప్రశ్నించవచ్చుగానీ, ఆయన్ను మాత్రం ప్రశ్నించినా, విమర్శలు చేసినా, ఇలా ఉపా చట్టాలతో జైళ్లకు పంపుతారా? అని నిలదీశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఇప్పటికే ప్రశ్న రావణ్‌పై పిఠాపురం, ఆ తర్వాత సర్పవరం, మచిలీపట్నం, పాయకారావుపేటలో జనసేన నేతలు కేసులు నమోదు చేశారు. నాలుగు పోలీస్‌స్టేషన్లలో కేసులు పెట్టడం, వాటికి బెయిల్ రావడంతో..ఐదో కేసు కింద ఉపా చట్టాన్ని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో 147, 148, 152, 197, 197(1డి), 353(1బి) బీఎన్ఎస్ సెక్షన్లతో పాటు 1967 ఉపా చట్టం సెక్షన్ 39 కింద కేసులు నమోదు చేశారని వివరించారు. ఒక వ్యక్తిపై ఒకే అంశంపై ఇన్ని కేసులు వరుస వారీగా పెట్టడమంటే అది కక్ష సాధింపు చర్య కాదా? అని నిలదీశారు. ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులకు కోర్టులు బెయిల్ ఇస్తుండడంతో దానికి ఎలాంటి అవకాశం లేకుండా 10 సంవత్సరాలకు పైబడి శిక్ష వర్తించే రాజద్రోహం, ఉపా లాంటి అక్రమ కేసులు పెట్టడం అత్యంత అమానుషం. కేసులతో ప్రశ్నించే విమర్శకుల గొంతునొక్కాలనుకోవడం దారుణమని తెలిపారు. గన్నవరం జనసేన నాయకుడు గరికపాటి శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారన్నారు. దీని వెనుక కూటమి పెద్దల హస్తం ఉన్నట్లు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు. ఉపా చట్టం ఏ రకంగా వర్తిస్తుందో పోలీసు ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలని నిలదీశారు. రాజకీయాల్లోగానీ, సమాజంలోగానీ పరస్పర విమర్శలు చేయవచ్చనీ, అలా కాకుండా ఉపా చట్టాన్ని నమోదు చేయడాన్ని వారు తప్పుపట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా తప్పుపట్టాయని తెలిపారు. సీఎం చంద్రబాబు తక్షణమే జోక్యం చేసుకుని.. ప్రశ్న రావణ్‌పై పెట్టిన ఉపా చట్టం కేసులను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రావణి, గిడ్డమ్మ, నగర కార్యదర్శి భారతిలు మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య నగర నాయకులు రేణుక, మునెమ్మ, కోటమ్మ, భాషా బేగం, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి, ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, రవితేజ, అఖిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన ఓటమి ఎరుగని నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని, కాంగ్రెస్ పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబుమాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన బాపూజీ 50 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించాడని కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారని రైతులు కార్మికులు దళితుల హక్కుల కోసం ఆయన కృషి చిరస్మరణీయమని సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ యన్ సి బజారన్న మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత్, పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన ముందుండి భారత సైన్యాన్ని నడిపించారని ఎన్నో మంత్రి పదవులు అలంకరించాడని ఆయనకు భారతరత్న ప్రకటించాలని బజారన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఐదు



రోడ్ల కూడలి నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, డాక్టర్ సెల్ డాక్టర్ అమరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎండ్లూరి లాజరస్, కాంగ్రెస్ నాయకులు పాట్రిక్ డేవిడ్, విజయ భాస్కర్ ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కిషోర్, ఆశీర్వాదం, దేవదానం, బి టి స్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక శిబిరాల నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలి**

**డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి.- జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు.సోమవారం జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (గ×=) కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలంలోని నన్నూరు, కల్లూరు మండలం లోని నాగేంద్రనగర్ సచివాలయం 94, వీకర్ సెక్షన్స్ కాలనీలోని సచివాలయం 97 లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను జాయింట్ కలెక్టర్ సందర్శించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (గ×=) ప్రత్యేక శిబిరాలను జాయింట్ కలెక్టర్ సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలు సమర్పించే ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి వెంటనే సంబంధిత పోర్టల్‌లో డిజిటైజ్ చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, కాలనీల్లో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అధికారులు, బూత్ లెవల్ అధికారులు (దీూలు), సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బి.ఎల్.ఓకు సహాయకులుగా ఐసీడీఎస్,మెప్మా, డ్వామా, డీఆర్‌డీఏ తదితర శాఖల నుంచి సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వారి సేవలను వినియోగించుకుని సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు.ఈ తనిఖీలలో ఓర్వకల్లు తహసీల్దార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి ఫరూక్ కు వినతి



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 06 ( నంది పత్రిక )** నంద్యాల ఆర్టీసీ డిపో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ, రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నంద్యాల బస్టాండ్ ఆవరణలో రిటైర్డ్ అసోసియేషన్ కార్యాలయం కోసం కేటాయించవలసిన స్థల సమస్యను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు పిలుపు మేరకు రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఫరూక్ కు మరో వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి ఫరూక్ స్పందిస్తూ, రిటైర్డ్ ఉద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిపో కార్యదర్శి మేడ బుద్ధుడు అధ్యక్షతన, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సి.బి. తిమ్మయ్య , ప్రసాద్ , రీజనల్ ప్రెసిడెంట్ ఆర్.సి. ఓబులేసు , డిపో ప్రెసిడెంట్ చంద్రమౌళి , రీజనల్ కమిటీ సభ్యులు పి.ఎం. గౌడ్, నాయకులు చెన్నారెడ్డి, నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహానుభావులు ఒకరిది జయంతి ఇంకొక్కరిది వర్ధంతి

### బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు రూరల్ మండలం బాలాజీనగర్ బిజెపి కార్యలయం నందు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వేల్పుల గోపాల్ మాట్లాడుతూ 6 జూలై 1901 కలకత్తా బెంగాల్ జన్మించారు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు గొప్ప విద్యావేత్త నెహ్రూ క్యాబినెట్‌లో పరిశ్రమల మంత్రి ఏక్ నిషాన్ ఏక్ విధాన్ ఏక్ ప్రధాన్ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి ప్రాణాలు అర్పించారు భారతీయ జనసంఘ్ ను 1951 లో స్థాపించారు విద్యావేత్త 33 ఏళ్లకే కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహించారు బలిదాన్ దివస్ గా భారత ప్రజలు బిజెపి కూడ నిర్వహిస్తారు. బాబు జగ్జీవన్ రామ్ బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు, భారత ఉప ప్రధాన మంత్రి బాధ్యతలు 35 ఏళ్లు కేబినెట్ మంత్రి భారత చరిత్రలోనే అత్యధిక కాలం మంత్రిగా పని చేసిన ఘనత వారిది వ్యవసాయ మంత్రిగా భారత్‌కు హరిత విప్లవం తీసుకొచ్చారు 1971 యుద్ధం భారత దేశ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు పాకిస్తాన్‌తో యుద్ధంలో విజయం బంగ్లాదేశ్ ఆవిర్భావం 50 ఏళ్లు ఎంపీ 1936 నుంచి 1986 వరకు ఎప్పుడు ఓటమి ఎరుగని ధీరుడు ఓడిపోకుండా పార్లమెంట్‌లో ఉన్నారు ఇద్దరు మహానుభావులు ఒకరిది జయంతి ఇంకొక్కరిది వర్ధంతి అభిమానులు ప్రజలు నివాళులు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బెస్త ఈరన్న తిరుమలేష్ రాఘవఆచారి రాముడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పవిత్రమైన అహోబిల క్షేత్రంపై రాజకీయాలు తగదు

### బి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి

### ఎమ్మెల్యే వ్యాఖ్యలు - హాస్యాస్పదంగా ఉన్నాయి

### మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 6, నంది పత్రిక:** సుప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిని కోరుకోవాలి తప్ప మఠము, దేవస్థానం అంటూ రాజకీయాలు చేయడం తగదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తెలిపారు. సోమవారం నాడు పట్టణ వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా హయంలో అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్యే మాట్లాడి ప్రజలను మోసం చేయడం సరికాదన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు మేరకు అహోబిల క్షేత్రం మఠం ఆధీనంలోనికి వెళ్లిపోయిందని, 2019 ఏప్రిల్ నెలలో హైకోర్టు మఠానికి అనుకూలంగా తీర్పు ఇవ్వగా, సుప్రీంకోర్టు 2024 లో తిరిగి మఠానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన అంశాన్ని గుర్తు ఆయన చేశారు. 2023లో ఆర్డర్ ఎవరు వేశారు, వైకాపాకు వారికి ఏమిటి సంబంధమని ప్రశ్నించారు. 2018-2019లో టెంకాయల వేలంపాట రూ.54 లక్షలు, 2019-20లో 51 లక్షలు, 2020-21లో 48 లక్షలు, ఇలా 2025-26కు 30 లక్షలకు చేరితే టెంకాయ ధర రూ.75 ఎందుకు ఉందని ప్రశ్నించారు. వైకాపా హయాంలో టెంకాయ ధర రూ.50 ఎక్కువగా ఉందన్న వారికి రూ.70 కనిపించడం లేదా అని ప్రశ్నించారు. టోల్గేట్ వసూలు వైకాపా హయాంలో ఎక్కువ అని గగోలు పెట్టారని, నేడు టెండర్లో వేలంపాట తక్కువకు పాడారని, గతంలో రూ. 50 లక్షలు పాట ఉన్నప్పుడు ఉన్నదానికంటే నేడు ఎందుకు ఎక్కువ వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. తమకు అవకాశం ఇస్తే రూ.40 లక్షలకు టెండర్ పాడి గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో పాటు టోల్గేట్ రూ.100 వసూలు చేస్తామని, అవకాశం ఇస్తారా ఇందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అలాగే అహోబిలంలో ఉద్యోగాల విషయంలో వైకాపా హయాంలో అహోబిలానికి చెందిన వారు కాకుండా ఇతరులకు ఉద్యోగాలు ఇప్పించారని అవాస్తవాలు మాట్లాడుతున్నారని, తెలుగుదేశం వారు ఉద్యోగాలు ఇప్పించినవారు స్థానికేతరులు కాదా అని అడిగారు. తాము ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఉద్యోగాలు ఇప్పించామన్నారు. అహోబిలానికి వస్తున్న సరుకులు ఎవరు నిలుపుదల చేశారని ప్రశ్నించారు. అహోబిలం వెంట్రుకలు చెన్నైలో అమ్ముకోవాల్సిన



పరిస్థితి ఎందుకు వచ్చిందని అడిగారు. ఎంతో పవిత్రమైన అహోబిలం అభివృద్ధిని ఆకాంక్షించాలి తప్ప చౌకబారు విమర్శలు మానుకోవాలని ఆయన తెలిపారు.

# యువతకు స్ఫూర్తిగా "స్టార్ట్ అప్ కడప"..!!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష



**కడప బ్యూరో చీఫ్, జూలై 6 : నంది పత్రిక** ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి యువత ఎదగాలన్న లక్ష్యంతో జిల్లాలో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. యువత నైపుణ్యతకు స్ఫూర్తిగా తీర్చిదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. పి4 విధానం ద్వారా జిల్లాలో ఇన్నోవేటీవ్ గా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ గా ఎదగాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి జిల్లా యంత్రాంగం చేసిన రూపకల్పన ప్రతి యువతకు ఆదర్శనీయం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు.ఇప్పటికే.. నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని, చివరిదశలో శరవేగంగా సాగుతున్న పనులను నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పూర్తిచేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ భవానీ ప్రసాద్, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, హౌసింగ్ పీడి రాజారత్నం, కాంట్రాక్టర్లు, ప్రాజెక్ట్ డిజైనర్లు, ఏడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న కర్నూలు పోలీసులు.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు పట్టణంలో రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగ్, గస్తీ విధుల్లో భాగంగా గణేష్‌నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలనీలో చోరీకి ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను కర్నూలు వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్ నేతృత్వంలోని పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు.గణేష్‌నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించినట్లు స్థానిక మహిళ రాజేశ్వరి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని చుట్టుముట్టి చోరీకి యత్నిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అదుపులోకి తీసుకున్న నిందితులు కర్నూలు, బుధవారపేటకు చెందిన షేక్ ఖాజా, షేక్ ఆలం హుస్సేన్‌లుగా గుర్తించారు. వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ ఘటనలో సమయస్ఫూర్తితో పోలీసులకు సమాచారం అందించిన రాజేశ్వరిని, అలాగే వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్న కర్నూలు వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్ ని, హెడ్ కానిస్టేబుల్ ధనరాజ్‌ను మరియు విధుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు అధికారులు అభినందించారు. ప్రజలు కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన 2004 బ్యాచ్ కానిస్టేబుళ్లు.

### పాత పెన్షన్ (ఓ పి యస్ ) మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన ... 2004 బ్యాచ్ కానిస్టేబుళ్ళు.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు కొత్త పేట లోని ఎస్పీ క్యాంపుకార్యాలయంలో సోమవారం 2004 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 2003 నోటిఫికేషన్ ద్వారా నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓ పి యస్ ) వర్తింపజేస్తూ, కేంద్ర ప్రభుత్వ మెమో57ను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. 21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించినందుకు రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎపి. శ్రీనివాసులు, ఆర్ ఐ లు నారాయణ, ఎస్సై సమీర్ భాషా తో పాటు 2004 బ్యాచ్‌కు చెందిన మొత్తం 48 మంది కానిస్టేబుళ్లు కర్నూలు జిల్లాలో ఉన్నారు.

# పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్.



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు పెంపుడు కుక్కలకు సోమవారం రేబీస్ వ్యాక్సిన్ వేసినట్లు పశు వైద్యాధికారి దస్తగిరి తెలియజేశారు. వెంకటేశ్వరపురం శిరివెళ్ల వీరారెడ్డిపల్లె తదితర గ్రామాలలో పలువురు పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేపించుకున్నారని పశువైద్యాధికారి తెలిపారు ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ లిసా అను వైరస్ ద్వారా రేబిస్ వ్యాధి సంక్రమిస్తుందని అన్నారు.జులై 6 న ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ ,దినోత్సవంగా జరుపుకుంటున్నామని రేబిస్ మరియు లెప్టో స్పైరోసిస్ కుక్కల నుండి వ్యాపిస్తుందని. బోవైన్ టీబి పెద్ద పశువుల నుండి టాక్సో అంత్రాక్స్ పిల్లుల నుండి పెద్ద పశువులు మేకలు, గొర్రెల నుండి బ్రూ సెల్లోసిస్ పెద్ద పసుపు మేకలు, గొర్రెలు మరియు కుక్కల ద్వారా సంక్రమిస్తుందని టినియాసిస్ పెద్ద పశువులు మేకలు గొర్రెలు పందుల నుండి జబ్బు వస్తుందన్నారు., ప్రధానంగా జూనోటిక్ వ్యాధులు కుక్కకాటువల్ల కలుషితమైన నీరు ఆహారం తీసుకోవడం వల్ల ఉడికి ఉడకని మాంసం తినడం వల్ల సంక్రమిస్తాయని ప్రజలు ఈ జూనోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుక్క కు రేబిస్ వ్యాధి సోకిన సమయంలో అధిక జ్వరంతో తిరుగుతూ ఉంటుందని నోటి వెంట జొల్లు కారుస్తుందని పశు వైద్యాధికారి దస్తగిరి పేర్కొన్నారు.

# సంజయ్ దత్‌ను సన్మానించిన బాలకృష్ణ..

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ సోమవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ.. సంజయ్ దత్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కుమార్తె, ఆసుపత్రి ట్రస్టీ అయిన నారా బ్రహ్మణి కూడా పాల్గొన్నారు. గతంలో క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సంజయ్ దత్ ఈ ఆసుపత్రిని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, అత్యాధునిక చికిత్సా పద్ధతుల గురించి ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో బసవతారకం ఆసుపత్రి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.



# జర్నలిస్టు జి. మోహన్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం దోషులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి : యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పెద్దకడబూరు మండలం జాలవడి గ్రామంలో శ్రీ చక్ర విలేకరి జి. మోహన్ రెడ్డిపై జరిగిన అమానుష దాడిని యునైటెడ్ జర్నలిస్టుల ఫోరం (యు జె యఫ్ ) కర్నూలు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య. ఇటువంటి ఘటనలు పత్రికా స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నాలకు నిదర్శనమని మేము భావిస్తున్నాం. విధి నిర్వహణ ముగించుకుని స్వగ్రామానికి వెళ్తున్న విలేకరిపై కాపుకాచి దాడి చేయడం దుండగుల తెగువకు నిదర్శనం. ఈ ఘటనను పోలీసులు అత్యంత సీరియస్‌గా పరిగణించి, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సమగ్ర దర్యాప్తు చేపట్టి, దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం సహా వర్తించే అన్ని కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ ఘటన వెనుక ఉన్న పూర్తి కుట్రను వెలికితీసి, ఎవరైనా ప్రేరేపించినా వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు వ్యక్తిగతంగా ఒక విలేకరిపై జరిగిన దాడులు మాత్రమే కావు. అవి ప్రజాస్వామ్య వ్యవస్థపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై, ప్రజలకు నిజాలను తెలియజేసే మీడియా వ్యవస్థపై జరిగిన దాడులుగా మేము భావిస్తున్నాం. జర్నలిస్టులను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా వార్తల సేకరణను అడ్డుకునే ప్రయత్నాలను యు జె యఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన విధానాలను అమలు చేయాలి. జిల్లా పోలీసు యంత్రాంగం బాధిత విలేకరి జి. మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులకు తగిన భద్రత కల్పించి, నిందితులకు చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# సార్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



**కర్నూలు సిటీ నందిపత్రిక** కల్లూరు అర్బన్ 35వ వార్డులోని 107వ పోలింగ్ బూత్ వద్ద నిర్వహిస్తున్న సార్ వెరిఫికేషన్ ప్రక్రియను వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్హులైన ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం రోజున కూడా బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. "మన ఓటు... మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ సహకరించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 35వ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ



**బనగానపల్లె జులై 6నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టిన భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్, ఐపీఎస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, వీఐపీ రాకపోకల మార్గాలు, ప్రజల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు తదితర కీలక ప్రాంతాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లపై సంబంధిత పోలీసు అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బీజేపీ శ్రేణులు సమన్వయంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

### బూత్ లెవల్ అధికారులతో కలిసి పనిచేయాలి: మండల ఇన్‌చార్జ్ హవిలిన్ బాబు పిలుపు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో** ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూ-2) అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని బీజేపీ కల్లూరు మండల ఇన్‌చార్జ్ హవిలిన్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం గణేష్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కల్లూరు మండలం-2 బీజేపీ అధ్యక్షులు ఉలిందకొండ రవి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హవిలిన్ బాబు మాట్లాడుతూ.. ఓటర్ల సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులతో (దీూూ) కలిసి బిఎల్‌ఏ-2 (దీూూ-2) ప్రతినిధులు ఎలా సమన్వయం చేసుకోవాలనే విషయంపై కీలక మార్గదర్శకాలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, జాబితాలో తప్పులను సరిదిద్దేలా క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ (ూూ=) ప్రక్రియపై బిఎల్‌ఏ-2లుగా నియమితులైన బీజేపీ నాయకులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మదనమోహన చారి, జిల్లా ఈసీ సభ్యులు రవితేజ, ఉలిందకొండ రవి ,ధనలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, బాలకృష్ణ, మండల సెక్రెటరీ శివలింగం, నాయకులు రాముడు, అశోక్, రమేష్ నాయక్, కిరణ్ ,తదితర పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో వచ్చిన అర్జీలుపై శాశ్వత పరిష్కారం చూపాలి.

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై 6: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అధికారులు అర్జీలుపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించి, పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్‌లలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోపు నాణ్యమైన విధంగా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కారాలు ఉండాలని, అర్జీదారులు సంతృప్తి స్థాయిని మరింత పెంచాలని అన్నారు.

**ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని.** టి.నరసాపురం మండలం మక్కినవారిగూడెంకు చెందిన సిరిమళ్ళ వెంకటేశ్వరరావు మా గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ 1.44 కోట్లకు పైగా ఎరువులు అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ చేపట్టాలని అర్జీని సమర్పించారు, ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామానికి చెందిన చల్లగుళ్ల నరేష్ కుమార్ పంట బోదేను పూడ్చివేశారని వారిపై చర్యలు తీసుకుని, పంట బోదేను తిరిగి ఏర్పాటు చెయ్యాలని కోరారు, పెదపాడు మండలం వట్లూరు గ్రామనివాసి షేక్ మహబూబ్ సుభాని ఇండ్లకు వెళ్ళే రహదారిని ఆక్రమించుకున్నారని విచారణ చేసి, యధాతథంగా తిరిగి రహదారిని ఏర్పాటు చెయ్యాలని కోరారు, జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామ నివాసి బెల్లంకొండ సుభాషిని ఇండ్ల నివాసాలు మధ్య వద్ద మేకలు పెంచుతున్నారని, దీనివల్ల దుర్వాసనతో పాటు పిల్లలు చదువు కునుటకు తీవ్ర ఆటంకం కలుగుతున్నదని, ఇబ్బందులు తొలగించాలని అన్నారు, మండవల్లి మండలం లింగాల గ్రామ నివాసి మారగాని సాంబశివ రావు డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో అధికారులు తప్పనిసరిగా అర్జీదారుని వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలి

### ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ మంగళవారం నాటికి 75 శాతం పూర్తి కావాలి

### అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై , 6 నంది పత్రిక** పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అర్జీదారుని కలిసి వారి సమస్యను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=), 22ఏ కేసుల పరిష్కారం, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించవద్దన్నారు. కొంతమంది అధికారులు కింద స్థాయి సిబ్బంది అర్జీదారుని దగ్గరకు పంపిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారుని వద్దకు వెళ్లి వారితో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సానుకూల దృక్పధంతో నిర్దేశించిన సమయంలోగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినట్లు అర్జీదారులు నుండి ఫిర్యాదు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో ప్రజలు సంతృప్తి స్థాయిలో వెనుకబడి ఉన్న ముసునూరు, జంగారెడ్డిగూడెం, పెదవేగి తహసీల్దార్లు తమ పనితీరుని మెరుగుపరచుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ పనులలో ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ ప్రక్రియ మంగళవారం నాటికి 75 శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. 22ఏ భూ సమస్యల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలు ప్రత్యేక అధికారి నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి -ప్రజలకు వారధిలా సమాచార శాఖ బాధ్యతగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిపిఆర్వో సి.హెచ్. కనకదుర్గ ప్రసాదు లింగం



**ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై 6: నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ని, మర్యాదపూర్వకంగా కలిసి పదోన్నతి పొంది విధుల్లో జాయిను అయిన డిపిఆర్వో సి.హెచ్.కనక దుర్గప్రసాదు లింగం పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సంబంధాలు శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలు మరింత వేగవంతం చెయ్యాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సమాచారాన్ని మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు వివరాలు, సమాచారాన్ని పారదర్శకంగా, వేగవంతంగా చేరవేసేందుకు ప్రజా సంబంధాలు శాఖ సమర్థవంతంగా కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. మారుతున్న కాలాన్ని అనుగుణంగా సోషల్ మీడియాను వినియోగించాలని అన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, సమాచార శాఖ బాధ్యతలను మరింత సమర్థంగా పనిచేసి అందరి మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్, ఏవిఎస్ సి.హెచ్.శ్రీనివాస నెహ్రూ, ఫోటో గ్రాఫరు పత్తి సాగర్, వీడియో గ్రాఫర్ వి.సంధ్యకమల, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com